విశాఖపట్నం
మంగళవారం 7 అక్టోబర్ 2025

For a pure tomorrow..

జయ జయహే

jayajayahey.in సంపుటి: 8 సంచిక: 248 వెల: రూ.5/- పేజీలు: 12

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## స్టాండ్‌లకు మహిళా క్రికెటర్ల పేర్లు



స్మృతి మంధాని వినతి.. రంగంలోకి లోకేశ్

స్టేడియంలో స్టాండ్లకు రవి కల్పన, మిథాలీ పేర్లు

9 నుంచి విశాఖలో మ్యాచ్‌ల నిర్వహణ

2

# ఉక్కు పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం





గత ఏడాదిగా చిత్తశుద్ధితో పని చేస్తున్నాం

35 శాతం నుంచి 79 శాతానికి ఉత్పత్తి పెంచాం

బలోపేతం చేసేందుకు కార్మికులు సహకరించాలి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పని చేస్తున్నాయి

సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడి

స్టీల్ ప్లాంట్ పని తీరుపై అధికారులతో కీలక సమీక్ష

ప్రత్యేకప్రతినిధి, జయజయహే :

విశాఖ ఉక్కు కర్మాగారం పటిష్టతకు, పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఏడాది కాలంలో కేంద్ర సాయం, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్లాంట్ ఉత్పత్తిలో గణనీయమైన పురోగతి వచ్చిందని ఇది ఆహ్వానించదగిన పరిణామంగా ముఖ్యమంత్రి తెలిపారు. గత ఏడాది సెప్టెంబర్‌లో ప్లాంట్ సామర్థ్యంలో 25 శాతం మాత్రమే ఉత్పత్తి జరగ్గా, ఈ సెప్టెంబర్‌లో అది 79 శాతానికి చేరిందని స్పష్టం చేశారు. ప్లాంట్‌ని నష్టాల నుంచి బయటపడేయడానికి, బలోపేతం చేయడానికి యాజమాన్యం, కార్మికులు, ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేయాల్సి ఉందని వివరించారు. గత సంవత్సర కాలంలో తీసుకున్న చర్యలు, సమిష్టి నిర్ణయాలు, సమన్వయం కారణంగా ప్లాంట్ మంచి ఫలితాలు సాధిస్తోందని సీఎం తెలిపారు. కర్మాగారాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణను రూపొందిస్తాయన్నారు. ప్లాంటు నిర్వహణ వ్యయాన్ని తగ్గించుకోవడంతో పాటు సామర్థ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ బలోపేతం చేయడంతో పాటు గరిష్ట ఉత్పత్తి స్థాయికి తీసుకెళ్లే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, స్టీల్ ప్లాంట్ ఉన్నతాధికారులతో సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్రం నుంచి ఆర్థిక సాయం తెచ్చామన్నారు. కూటమి ప్రభుత్వ ప్రయత్నాలతో నాడు కేంద్రం ప్లాంట్ పరిరక్షణ కోసం రూ. 11వేల 440 కోట్ల సాయం అందించిందని గుర్తు చేశారు. మెజారిటీ మొత్తం ఇప్పటికే విడుదల కావడంతో ఆ నిధుల్ని వినియోగించి ప్లాంట్‌ను గాడిన పెట్టే పనులు చేపట్టామని అధికారులు వివరించారు. ఏడాది కాలంలో అటు కేంద్ర సాయం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం వివిధ విభాగాల్లో అందిస్తున్న సహకారంతో ఉత్పత్తి సామర్థ్యం గణనీయంగా పెరిగిందని తెలిపారు. మూడవ త్రైమాసికం ముగిసేలోగా 92.5 శాతం ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకోవాలని సీఎం సంబంధిత అధికారులకు ..మిగతా 2లో



## ఎన్నికల నగారా

బీహార్‌లో రెండు విడతల్లో ఎలక్షన్

243 స్థానాలకు ఎన్నికలు

నవంబర్ 6, 11న నిర్వహణ

ఆన్‌లైన్‌లో నామినేషన్లు, అఫిడవిట్ లు

పోలింగ్ బూత్‌లలో వెబ్ కాస్టింగ్

సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెల్లడి

ప్రత్యేకప్రతినిధి, జయజయహే :

బీహార్ ఎన్నికల షెడ్యూల్‌ను సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ప్రకటించారు. రెండుదశల్లో ఎన్నికలు జరుగుతాయి. మొదటి విడతకు అక్టోబర్ పదో తేదీన, రెండో విడతకు పదమూడో తేదీన నోటిఫికేషన్ జారీ చేస్తారు. నవంబర్ 6వ తేదీన మొదటి విడత పోలింగ్ జరుగుతుంది. రెండో విడత పోలింగ్ నవంబర్ 11న జరుగుతుంది. నవంబర్ పద్నాలుగో తేదీన కౌంటింగ్ జరుగుతుంది. అభ్యర్థులు ఈ సారి ఆన్ లైన్‌లోనూ నామినేషన్లు, అఫిడవిట్లు సువిధ పోర్టల్‌లో దాఖలు చేయవచ్చు. ఎన్నికల ప్రక్రియను మరింత సులభతరం చేస్తున్నామని అన్ని పోలింగ్ బూత్‌లలో వెబ్ కాస్టింగ్ ఉంటుందని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ప్రకటించారు. సోషల్ మీడియాపై ప్రత్యేకంగా ..మిగతా 2లో

## గోపాల గౌడ తీర్పులు చారిత్రాత్మకం



మట్టివాసనలు తెలిసిన రైతు బిడ్డ

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు

ప్రత్యేకప్రతినిధి, జయజయహే

సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ మట్టి వాసనలు తెలిసిన రైతుబిడ్డ అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. డబ్బు కోసం కాకుండా సగటు ప్రజలకు న్యాయం చేసేందుకు గోపాలగౌడ వచ్చారని ఉద్ఘాటించారు. తన వృత్తి జీవితాన్ని కార్మికులు, కర్షకుల కోసం అంకితం చేశారని ప్రశంసించారు. ఎన్నో కీలక కేసుల్లో గోపాలగౌడ ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకమని ఉద్ఘాటించారు. సోమవారం కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో పవన్ కల్యాణ్ పర్యటించారు. గోపాల గౌడ ..మిగతా 2లో





## సీజేఐపై దాడి

2

చెప్పుతో దాడికి లాయర్ యత్నం

అడ్డుకుని పోలీసులకు అప్పగించిన సహచరులు

సనాతన ధర్మాన్ని కించపరిస్తే సహించమని కేకలు

అన్ని మతాలను గౌరవిస్తానని వివరణ ఇచ్చిన గవాయ్



## గేర్ మార్చిన పవన్

-వరుసగా జిల్లాల టూర్

- తొలుత కురుపాం ఆశ్రమ పాఠశాలకు

- తర్వాత పలు జిల్లాల్లో పర్యటనలు

ప్రత్యేకప్రతినిధి, జయజయహే

డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ గేర్ మార్చారా.. రాజకీయంగా కొత్త వ్యూహాలను అమలు చేయబోతున్నారా.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని బలోపేతం చేస్తూనే.. జనసేన పార్టీని బలపర్చేందుకు చర్యలు చేపడుతున్నారా.. అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ఇటీవల పార్టీ బలోపేతం చేసుకోవాలని జనసేన ఎమ్మెల్యేలకు పవన్ కల్యాణ్ నిర్దేశించారు. ఎక్కువగా ప్రజల మధ్యలోనే ఉండాలని, ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇదే సమయంలో పవన్ సైతం నిత్యం ప్రజల్లో ఉండేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం హోదాలో ..మిగతా 2లో

## జగన్‌కు ఆ హక్కు లేదు



కల్తీ మద్యంతో ఎన్నో ప్రాణాలు తీసారు

గిరిజనులపై మీకు శ్రద్ధ లేనే లేదు

బాలికలకు పచ్చకామెర్లపై విచారణ

నివేదిక రాగానే చర్యలు తీసుకుంటాం

హోం మంత్రి అనిత వ్యాఖ్యలు

కేజీహెచ్‌లో బాధితులకు పరామర్శ

విశాఖపట్నం, జయజయహే

జగన్ హయాంలో కల్తీ మద్యంతో ఎంతోమంది ప్రాణాలను తీశారని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యంతో పలువురు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. ప్రజల ఆరోగ్యం గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి లేదని ధ్వజమెత్తారు. గత జగన్ ప్రభుత్వంలో ఇద్దరు గిరిజనులు డిప్యూటీ సీఎంలు అయ్యారని... కానీ కనీసం ఒక్కసారైనా ఆశ్రమ పాఠశాలలను సందర్శించారా..? అని ప్రశ్నించారు. కానీ ఎన్డీయే ప్రభుత్వంలో మంత్రులు నిరంతరం పర్యవేక్షిస్తున్నామని స్పష్టం చేశారు హోంమంత్రి అనిత. సోమవారం కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మన్యం ..మిగతా 2లో

## గిరిజన బిడ్డలపై శ్రద్ధ ఏదీ

స్వచ్ఛమైన నీరు కూడా ఇవ్వలేరా

కూటమి ప్రభుత్వంపై షర్మిల ఆగ్రహం



ప్రత్యేకప్రతినిధి, జయజయహే :

గిరిజన బిడ్డల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ?గిరిజన బిడ్డలు ఏం తింటున్నారో చూసే పర్యవేక్షణ ఈ ప్రభుత్వానికి అసలే లేదని విమర్శించారు. సంక్షేమ బడుల్లో తాగేందుకు గుక్కెడు మంచినీళ్లు కూడా లభించడం లేదని చెప్పుకొచ్చారు. గిరిజన బిడ్డల కడుపునకు బుక్కెడు అన్నం పెట్టడం లేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి గిరిజన బిడ్డల సంక్షేమం పట్టదా అని ప్రశ్నించారు వైఎస్ షర్మిల. కురుపాం గిరిజన గురుకులంలో ..మిగతా 2లో

# స్టాండ్‌లకు మహిళా క్రికెటర్ల పేర్లు

## స్మృతి మంధాని వినతి.. రంగంలోకి లోకేశ్

## స్టేడియంలో స్టాండ్లకు రవి కల్పన, మిథాలీ పేర్లు

## 9 నుంచి విశాఖలో మ్యాచ్‌ల నిర్వహణ

**విశాఖపట్నం,జయజయహే**



వైజాగ్ క్రికెట్ స్టేడియం ఓ సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుడుతోంది. ఇద్దరు లెజెండరీ క్రికెటర్లకు అరుదైన గౌరవం దక్కబోతోంది. ఐటీ మంత్రి నారా లోకేష్ చొరవతో ఏసీఏ - వీడీసీఏ స్టేడియంలో రెండు స్టాండ్లకు మహిళా క్రికెటర్లు.. మిథాలీ రాజ్, రవి కల్పన పేర్లు పెట్టనున్నారు. విమెన్ క్రికెట్ షైనింగ్ స్టార్ స్మృతి మందాన సూచనకు నారా లోకేష్ వెంటనే స్పందించారు. ఆగస్ట్ నెల చివర్లో వైజాగ్‌లో 'బ్రేకింగ్ బౌండరీస్' అనే కార్యక్రమం జరిగింది. ఇండియన్ మహిళా క్రికెట్ జట్టు సభ్యులందరూ హాజరైన ఆ ఈవెంట్‌కు మంత్రి నారా లోకేష్ చీఫ్ గెస్ట్. ఆ కార్యక్రమంలో ఇండియన్ టీమ్ కెప్టెన్ హార్మన్, లెజెండరీ క్రికెటర్ మిథాలీ, స్మృతి మందానతో కలిసి లోకేష్ ఓ సెషన్‌లో పాల్గొన్నారు. ఈ సెషన్‌లో దేశంలోని స్టేడియాల్లో పురుష క్రికెటర్ల పేర్లతో ఎన్నో స్టాండ్స్ ఉన్నా, మహిళా క్రికెటర్లకు అలాంటి గుర్తింపు దక్కడం లేదని ఆమె ప్రస్తావించారు. మహిళల విజయాలను గుర్తించి, వారి పేరుతో స్టాండ్స్ ఏర్పాటు చేస్తే ఎంతో మంది అమ్మాయిలకు అది స్ఫూర్తినిస్తుందని ఆమె అన్నారు.

స్మృతి మంధాన సూచనకు మంత్రి లోకేష్ వెంటనే స్పందించారు. ఈ ఆలోచనను ఆచరణలో పెట్టడానికి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ తో మాట్లాడారు. ఫలితంగా, భారత క్రికెట్ దిగ్గజం, మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అంతర్జాతీయ వికెట్ కీపర్ రవి కల్పన పేర్లను స్టాండ్లకు పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు వైజాగ్ స్టేడియంలోని ఆ కొత్త స్టాండ్లను అక్టోబర్ 12న, ఇండియా-ఆస్ట్రేలియా మహిళల ప్రపంచ కప్ మ్యాచ్ సందర్భంగా ప్రారంభించనున్నారు. మహిళా క్రికెటర్ల సేవలను గుర్తించి, లింగ సమానత్వానికి ప్రాధాన్యం ఇవ్వడంలో ఇదొక కీలక ముందడుగు అని లోకేష్ పేర్కొన్నారు. ఇప్పటి వరకూ.. దేశంలో ఎక్కడా మహిళా క్రికెటర్ల పేరుతో ఎలాంటి స్టాండ్‌లు, పెవిలియన్‌లు లేవు. విశాఖ స్టేడియం.. ఈ సరికొత్త చరిత్ర లిఖిస్తోంది. ఇద్దరు మహిళా క్రికెటర్ల పేర్లను స్టాండ్లకు పెట్టడం ద్వారా వారికి గౌరవాన్ని తీసుకొస్తోంది. మిథాలీ రాజ్ ఇండియన్ విమెన్ క్రికెట్‌కు ఓ ఐకాన్. భారత్ తరపున అత్యధిక పరుగులు చేసిన క్రీడాకారిణి. భారత క్రికెట్ టీమ్‌కు సుదీర్ఘ కాలం కెప్టెన్‌గా పనిచేశారు. రవి కల్పన... ఓ సామాన్య కుటుంబం నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారిణి. ఆమె తండ్రి విజయవాడలో ఓ ఆటో డ్రైవర్. కుటుంబ పరిస్థితులతో అవరోధాలు ఎదురైనా.. కల్పన.. అంచెలంచెలుగా ఎదుగుతూ భారత జట్టులో స్థానం సంపాదించారు. వీరిరువురూ ఎంతో మందికి స్ఫూర్తి అని వీరి పేర్లను స్టాండ్లకు పెట్టడం వల్ల మరింతమంది మహిళా క్రికెట్‌లోకి రావడానికి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని %నాజూ% తెలిపింది. దేశంలోని ఇతర క్రికెట్ అసోసియేషన్లు కూడా చొరవ చూపితే మరింత మంది మహిళా క్రీడాకారులకు గుర్తింపు వస్తుంది.



## ఉక్కు పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం

**మొదటి పేజీ తరువాయి...**

సూచించారు. ప్లాంట్ పనితీరు, పురోగతిపై ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్ష చేస్తామని సీఎం స్టీల్ ప్లాంట్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రతినెలా సీఎస్ స్థాయిలో ప్లాంట్?పై రివ్యూ చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌తో పాటు ఆర్ఐఎన్ఎల్ సీఎండీ అజిత్ కుమార్ సక్సేనా, మినిస్ట్రీ ఆఫ్ స్టీల్ జాయింట్ సెక్రటరీ అబిజిత్ నరేంద్ర, డైరెక్టర్ జీవీఎన్ ప్రసాద్ పాల్గొన్నారు. మరోవైపు రియల్ టైమ్ గవర్నెన్స్ విభాగంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సమీక్షకు సీఎస్ కె. విజయానంద్, మంత్రి పార్థసారథి, ఐటీ, ఆర్టీజీఎస్, సీఎంఓ ఉన్నతాధికారులు హాజరయ్యారు. వివిధ శాఖల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌరసేవల్లో ప్రజల సంతృప్త స్థాయిపై ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. అందిస్తున్న పౌర సేవలపై ప్రజల నుంచి ఐవీఆర్ఎస్, క్యూఆర్ కోడ్ ల సాయంతో రాష్ట్ర ప్రభుత్వం సమాచారం సేకరించింది.

## గేర్ మార్చిన పవన్

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లాల్లో పర్యటిస్తూ ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడంతోపాటు.. జనసైనికులతో ప్రత్యేకంగా భేటీలు కావాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. పవన్ కల్యాణ్ ఈ నెలలో పలు జిల్లాల్లో పర్యటించనున్నారు. డిప్యూటీ సీఎం హెూదాలో ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడంతోపాటు.. ఆయా జిల్లాల్లో జనసైనికులు, వీరమహిళలు, పార్టీ నేతలతో భేటీ నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ను రూపొందించే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తొలుత పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం వెళ్తారు. అక్కడి గురుకుల పాఠశాలలో విద్యార్థినులు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన క్రమంలో ఆ పాఠశాలను పరిశీలిస్తారు. ఆ తరువాత పిఠాపురం నియోజకవర్గంలో పవన్ పర్యటిస్తారు. ప్రకాశం, శ్రీపొట్టి రాములు నెల్లూరు జిల్లాల్లోనూ పవన్ పర్యటన ఉంటుందట. ఆ తరువాత రాజోలు నియోజకవర్గంలో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొనున్నారు. అయితే, ఈ పర్యటనకు సంబంధించిన తేదీలను త్వరలో ఖరారు చేయనున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొన్న తరువాత ఆ ప్రాంత జనసైనికులు, వీర మహిళలు, నాయకులతో పవన్ కల్యాణ్ భేటీ అవుతారని పార్టీ నేతలు చెబుతున్నారు.

## గిరిజన బిడ్డలపై శ్రద్ధ ఏదీ

**మొదటి పేజీ తరువాయి...**

కలుషిత నీరు తాగి ఇద్దరు విద్యార్థినులు మరణించిన ఘటనపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. పాలన వైఫల్యంతో ముక్కుపచ్చలారని బిడ్డలను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ?128 మంది గిరిజన బిడ్డలు ఆస్పత్రుల పాలయ్యారంటే ఇది పూర్తిగా ప్రభుత్వ నిర్లక్ష్యమేనని విమర్శించారు. చనిపోయిన బిడ్డల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు వైఎస్ షర్మిల. అత్యవసర వార్డుల్లో చికిత్స పొందుతున్న బిడ్డలకు మెరుగైన వైద్యం అందేలా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని సూచించారు. ?ఈ ఘటన మరోచోట పునరావృతం కాకుండా ఉన్నత స్థాయి కమిటీ వేసి విచారణ జరుపాలని కోరారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని రోగాలపై నెట్టి తప్పుకుందామని చూస్తే ఊరుకునేది లేదని చెప్పుకొచ్చారు. గిరిజన బిడ్డలపై కూటమి ప్రభుత్వానికి అంత చిన్నచూపు ఎందుకని ప్రశ్నించారు. అవి వసతి గృహాలు కాదని.. సమస్యలకు లోగిళ్లని విమర్శించారు. ?గురుకులాల పేరు చెబితేనే బిడ్డలు వణుకుతున్నారంటే అక్కడ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోందని షర్మిల విమర్శించారు.

## గోపాల గౌడ తీర్పులు చారిత్రాత్మకం



**మొదటి పేజీ తరువాయి...**

75వ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు పవన్. గోపాలగౌడ రాసిన పుస్తకాన్ని పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. పవన్‌ని చూడటానికి భారీగా తరలివచ్చారు అభిమానులు, ప్రజలు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ప్రసిద్ధ కవి కుప్పలి వెంకటప్పను గుర్తు చేసుకున్నారు పవన్ కల్యాణ్. ఈ సందర్భగా ఆయన ప్రసంగించారు. పదవిలో ఉన్నప్పుడు ఎలా ఉండాలి, పదవి తర్వాత ఎవరి కోసం జీవించాలో గోపాలగౌడ ప్రత్యక్ష నిదర్శనమని కొనియాడారు. భూ సేకరణ చట్టంతో ఇబ్బందులు పడే వారి పక్షాన గోపాలగౌడ నిలిచారని ప్రశంసించారు. ఏ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలు చేసినా ఎదురు నిలిచారని చెప్పుకొచ్చారు. జనసేన చేపట్టిన పోరాటాల్లో గౌపాలగౌడ ఇచ్చిన సలహాలు ఎంతో ఉపయోగపడ్డాయని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. 'రాజ్యాంగాన్ని కాపాడే విషయంలో గోపాలగౌడ యువ న్యాయవాదాలకు దిశానిర్దేశం చేశారు. రైతులు, పర్యావరణం అనే అంశాలు నన్ను గోపాలగౌడకు దగ్గర చేసింది. మన బిడ్డల భవిష్యత్తు కోసం రాజకీయాలు చేయాలని నమ్మారు. నేను గతంలో ఓడిపోయిన సమయంలో వెన్నుతట్టి ధైర్యం చెప్పారు. కులం, సామాజిక కట్టుబాట్లను దాటి దేశ ప్రయోజనాల కోసం ముందుకెళ్లాలని గోపాలగౌడ చెప్పారు. పెన్నా పరివాహక ప్రాంతం విస్తారంగా చెరువులు ఉన్నా... ఇప్పుడు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. కోలార్, చిక్ బల్లాపూర్ ప్రాంతాల్లో ఇప్పుడు నీటిసమస్య ఉంది. ఈ సమస్యని పరిష్కరించడానికి ఏపీ నుంచి సహకారం అందిస్తాం. న్యాయరంగంలో గోపాలగౌడ గొప్ప వ్యక్తి.. ఆయన పుట్టినరోజు వేడుకలకు రావటం సంతోషాన్ని ఇచ్చింది. కర్ణాటకలో చాలా తెలుగు కుటుంబాలు నివశిస్తున్నాయి. సంస్కృతి - సంప్రదాయాల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య సంబంధం ఉంది. ఏనుగుల గుంపులని కట్టడి చేసేందుకు కుంకీ ఏనుగులని కర్ణాటక ఇచ్చింది. ఏపీలో పంటపొలాలు నాశనం కాకుండా కర్ణాటక ప్రభుత్వం సహకరించింది. శ్రీశైలం దేవస్థానానికి వచ్చే కర్ణాటక భక్తులకు సౌకర్యాల విషయంలో సానుకూలంగా ఉన్నాం' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తన జన్మదిన వేడుకలకు ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రావటం చాలా సంతోషంగా ఉందని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి వి.గోపాలగౌడ వ్యాఖ్యానించారు. రైతులు, యువత, మహిళల అభ్యున్నతి గురించి పవన్ కల్యాణ్ నిరంతరం ఆలోచిస్తారని ప్రశంసించారు. సినిమాల్లోనే కాకుండా నిజజీవితంలో కూడా పవన్ కథానాయకుడేనని కొనియాడారు. కర్ణాటకలోని మూడు జిల్లాల్లో నీటి సమస్య ఉందని తెలిపారు. సీఎం నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి పవన్ కల్యాణ్ నీటి సమస్యని పరిష్కరించాలని కోరుతున్నానని గోపాలగౌడ పేర్కొన్నారు.



## జగన్‌కు ఆ హక్కు లేదు

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లా గిరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థులను అనిత పరామర్శించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు హెూంమంత్రి. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లాడారు. వైద్యుల నిపుణులతో ఒక కమిటీ వేశామని.. సమగ్రమైన విచారణ జరుగుతోందని చెప్పుకొచ్చారు. పాఠశాలల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని వివరించారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న విద్యార్థులను మంత్రి సంధ్యారాణి ఆదివారం పరామర్శించారని తెలిపారు. హోంమంత్రి అనిత. కూటమి ప్రభుత్వంలో గిరిజన విద్యార్థులకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని వ్యాఖ్యానించారు. గిరిజన విద్యార్థుల ఆరోగ్యంపై అధికారులు ప్రత్యేకమైన దృష్టి పెట్టారని చెప్పుకొచ్చారు. ఎప్పటికప్పుడూ అధికారులు కూడా అప్రమత్తంగా ఉంటూ నిరంతరం పరిశీలిస్తున్నారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.



## ఎన్నికల నగారా

**మొదటి పేజీ తరువాయి...**

నిఘా పెట్టామన్నారు. బీహార్ ఎన్నికల నుంచి కొత్తగా 17 రకాల సంస్కరణలు తీసుకు వస్తున్నామని తెలిపారు. ఈవీఎంలలో మిస్ మ్యాచ్ అయితే రీకౌంటింగ్ తప్పనిసరి చేశామని తెలిపారు. బీహార్‌లో 243 స్థానాల అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. బీహార్‌లో ఈ ఎన్నికల్లో 7.42 కోట్ల మంది ఓటర్లు ఓటు వేస్తారు. ఎన్డీఏ (బీజేపీ-జేడీయూ) మరోసారి అధికారంలోకి రావాలని, ఇండీ కూటమి (ఆర్జేడీ-కాంగ్రెస్) అధికారాన్ని చేజిక్కించుకోవాలని పోటీ పడుతున్నాయి. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పూర్తయిన తర్వాత సెప్టెంబర్ 30న ఫైనల్ వోటర్ లిస్ట్ విడుదలైంది. దీనిలో 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. జూన్ 24 నాటికి 7.89 కోట్ల మంది ఉండగా, 65 లక్షల మంది పేర్లు తొలగించారు. బీహార్‌కు చెందిన 75 లక్షల మంది బయటి రాష్ట్రాలకు ఉపాధి కోసం వెళ్లారు. వారి ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి పోలింగ్ బూతులో 1,200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా ఏర్పాటు చేశారు. బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓ) ఐడీ కార్డులు ధరిస్తారు. ఓటర్ల మొబైల్‌లు బూతు వెలుపల డిపాజిట్ చేయాలి. సెంట్రల్ ఆబ్జర్వర్లు 287 ఐఏఎస్, 58 ఐపీఎస్, 80 ఐఆర్ఎస్‌లు పోలింగ్ స్టేషన్లను పరిశీలిస్తారు.

ముఖ్యమంత్రి నీతిష్ కుమార్ నాయకత్వంలోని ఎన్డీఏ (బీజేపీ, జేడీయూ, ఎల్‌జేపీ-రామ్ విలాస్) అధికారాన్ని కాపాడుకోవాలని పోరాడుతోంది. ఆర్జేడీ, కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి ఈ సారి అధికారాన్ని అందుకోవాలని ప్రయత్నిస్తున్నారు. రాహుల్ గాంధీ ఆగస్టులో పాదయాత్రలు, ప్రియాంక గాంధీతో ర్యాలీలు నిర్వహించారు. జన్ సురాజ్ పార్టీ పేరుతో పొలిటికల్ స్ట్రాటజిస్ట్ ప్రశాంత్ కిషోర్ కూడా రంగంలో ఉన్నారు. దీంతో బీహార్ ఫలితంపై ఆసక్తి ఏర్పడింది. గత నాలుగు పర్యాయాలను పరిశీలిస్తే, బీహార్‌లో అత్యధిక దశల పోలింగ్ 2010లో ఆరు దశల్లో జరిగింది. ప్రతిసారీ నితీష్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.



## సీజేఐపై దాడి

**ప్రత్యేకప్రతినిధి, జయజయహే**

సుప్రీంకోర్టు లో సోమవారం నాడు అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ పై లాయర్ ఒకరు చెప్పుతో దాడికి యత్నించారు. తోటి లాయర్లు అడ్డుకుని అతనిని పోలీసులకు అప్పగించారు. నిందితుని న్యాయవాది రాకేష్ కిషోర్‌గా గుర్తించారు. ఈ ఘటనకు ముందు 'సనాతన ధర్మాన్ని కించపరిస్తే సహించేది లేదు' అని లాయర్ కేకలు వేయడం కనిపించింది. అయితే ఇలాంటి వాటికి తాను భయపడేది లేదని ఘటన అనంతరం సీజేఐ అన్నారు. యథాప్రకారం కోర్టు ప్రొసిడింగ్స్ కొనసాగించారు. నిందితుడిని ఢిల్లీ డీసీపీ, సుప్రీంకోర్టు భద్రతా అధికారులు ప్రస్తుతం ప్రశ్నిస్తున్నారు. జవారి ఆలయంలోని ఏడడుగులు విష్ణుమూర్తి విగ్రహాన్ని పునర్నిర్మించి, పునఃప్రతిష్ఠించేలా ఆదేశించాలని కోరుతూ వేసిన ఒక పిటిషన్‌ను సెప్టెబర్ 16న సీజేఐ తోసిపుచ్చారు. ఇది ప్రచారం కోసం వేటిన పిటిషన్‌గా ఆయన పేర్కొన్నారు. 'ఇది కచ్చితంగా పబ్లిసిటీ ఇంట్రెస్ట్ లిటిగేషన్. ఏదైనా చేయమని ఆయననే వెళ్లి అడగండి. ఇది చేస్తే మీరు విష్ణువుకు మంచి భక్తుడనిపించుకుంటారు. ఆయనను ప్రార్థించి, మెడిటేషన్ చేయండి' అని సీజేఐ పేర్కొన్నట్టు తెలుస్తోంది. ఇది పూర్తిగా భారత పురావస్తు పరిశోధనా సంస్థ పరిధిలోకి వస్తుందని, ఏఎస్ఐ అనుమతి ఇస్తుందో లేదో తెలియదని సీజేఐ అన్నారు. 'ఈలోపు మీరు శైవానికి వ్యతిరేకం కాకుంటే అక్కడికి వెళ్లి ప్రార్థించండి. అక్కడ చాలా పెద్ద శివలింగం ఉంది. అది ఖజరహెూలోనే అతిపెద్దది' అని సీజేఐ వ్యాఖ్యానించారు. కాగా, ఆయన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో దుమారం రేపాయి. అయితే తన వ్యాఖ్యలను వక్రీకరించారని, అన్ని మతాలను తాను గౌరవిస్తానని సీజేఐ ఆ తర్వాత వివరణ ఇచ్చారు.

**గవాయ్‌పై దాడి ఘటన... తీవ్రంగా ఖండించిన మోదీ**

దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో సోమవారం తీవ్ర కలకలం రేగింది. భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బీఆర్ గవాయ్ పైకి ఓ వ్యక్తి బూటు విసిరేందుకు యత్నించడం ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఘటనను ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన జస్టిస్ గవాయ్‌తో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. వివరాల్లోకి వెళితే, సోమవారం ఉదయం సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా, న్యాయవాది దుస్తుల్లో ఉన్న ఓ వ్యక్తి అనూహ్యంగా ధర్మాసనం వైపు దూసుకొచ్చాడు. సీజేఐ జస్టిస్ గవాయ్‌పైకి తన పాదరక్షను విసిరేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకుని కోర్టు హాలు నుంచి బయటకు తీసుకెళ్లారు. ఆ సమయంలో ఆ వ్యక్తి 'సనాతన ధర్మం' గురించి నినాదాలు చేసినట్లు సమాచారం. ఈ అనూహ్య ఘటనతో విచారణకు కొద్దిసేపు అంతరాయం కలిగినా, సీజేఐ జస్టిస్ గవాయ్ ఏమాత్రం చలించలేదు. "ఇలాంటి వాటివల్ల మన ఏకాగ్రత దెబ్బతినకూడదు. మేం చలించం. ఇవి నన్ను ప్రభావితం చేయలేవు" అని వ్యాఖ్యానించి విచారణను కొనసాగించారు. ఆ తర్వాత, దాడికి యత్నించిన వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, ఆ విషయాన్ని విస్మరించాలని ఆయన సూచించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారు. "సుప్రీంకోర్టులో సీజేఐ జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడి ప్రతి భారతీయుడినీ ఆగ్రహానికి గురిచేసింది. ఇలాంటి నీచమైన చర్యలకు మన సమాజంలో చోటు లేదు. ఇది తీవ్రంగా ఖండించదగింది" అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

# చిన్నారుల ఆలోచన గొప్పది

**లయన్ డా. పైడి.సింధూర**

**శ్రీకాకుళం టౌన్, జయజయహే**

కామేశ్వరి లక్ష్మీదీక్షిత, కామేశ్వరి వీక్షితల ఆలోచన గొప్పదని, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షురాలు లయన్ డా.పైడి.సింధూర అన్నారు. పట్టణ పేదల నిర్మూలన వ్యవస్థ నైట్ షెల్టర్ ఆవరణలో, శ్రీకాకుళం న్యూ కోలనీలో నివాసముంటున్న పురోహితులు విశ్వనాథ సంతోష్ కుమార్, బాల గాయత్రిల కుమార్తెలు జన్మదినం సందర్భంగా అన్నప్రసాదాన్ని అందించారు. అతిధిగా పాల్గొన్న డా.పైడి.సింధూర నైట్ షెల్టర్ లో అన్నప్రసాదాన్ని అందించి మాట్లాడుతూ చిన్నారులు కామేశ్వరి లక్ష్మీదీక్షిత, కామేశ్వరి వీక్షితలు జన్మదిన వేడుకలను, నిరాశ్రయుల మధ్య జరుపుకోవటం స్ఫూర్తిదాయకమని, వేడుకలకు అధిక ధనాన్ని వృధా చేయటం కన్నా, పది మంది ఆకలి తీర్చటంలో ఆత్మసంతృప్తి కలుగుతుందని, ఈ వేడుకలను లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో జరుపుకోవటం ఆనందంగా ఉందన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ సేవా కార్యక్రమాలలో ముఖ్య స్థంభం అన్నవితరణ అని, ఆహారం అంధక, ఆకలితో ఎవరూ ఉండకూడదనే ముఖ్య ఉద్దేశమన్నారు. నెలలో సుమారు పదిహేను రోజులు హాంగర్ ఫీడింగ్ కార్యక్రమాలని చేస్తున్నామని, నిరంతరం ఈ సేవను కొనసాగిస్తామన్నారు.




ఈ రోజు కార్యక్రమానికి సహకరించిన ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ నంది. ఉమా శంకర్, లయన్ పొడుగు.చరణ్, నేటి దాతలు విశ్వనాథ సంతోష్ కుమార్, బాల గాయత్రిలకు ప్రత్యేక కృతజ్ఞతలన్నారు. అనంతరం పలు ముఖ్య కూడలిలో అభాగ్యులకు ఆహారాన్ని, లయన్స్ సేవకులు అందించారని ఈ సందర్భంగా తెలిపారు. అన్నప్రసాద వితరణలో నేటి దాతలు విశ్వనాథ సంతోష్ కుమార్ కుటుంబసభ్యులు, నైట్ షెల్టర్ నిర్వాహకురాలు వైశ్యరాజు.వెంకటలక్ష్మి, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఉపాధ్యక్షులు డా.బోగెల.ఉమా మహేశ్వర రావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ భరత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన స్టేట్ జాయింట్ సెక్రెటరీ గుర్రం గౌతమ్



**రాజమండ్రి, జయజయహే:**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి స్టేట్ జాయింట్ సెక్రెటరీ గుర్రం గౌతమ్ . ఈ సందర్భంగా మాజీ ఎంపీ భరత్ ను వారి మిత్ర బృందంతో కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి సిటీ బూత్ ప్రెసిడెంట్ గణేష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి 30వ వార్డ్ ఇంచార్జ్ కాటం రజనీకాంత్, వైయస్సార్సీపి నాయకులు దుల్లం ప్రసాద్, ఉమ యాదవ్, ఎండి ఉస్మాన్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# మూడేళ్లగా విడో పింఛన్ కోసం ఎదురుచూపులు

**భర్త చనిపోయి**

**మూడేళ్లు కావస్తున్న అందని పింఛన్**

**-అధికారుల చుట్టూ**

**తిరిగిన ఫలితం శూన్యం.!**

**-విడో లేదా వృద్ధాప్య పింఛన్ అయిన**

**మంజూరు చేయాలంటూ వినతి**

**మక్కువ, జయజయహే**

భర్త చనిపోయి మూడేళ్లు కావస్తున్న వీడో పింఛన్ మంజూరు కాకపోవడంతో ఓ వృద్ధ మహిళ బతుకు భారంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. పార్వతీపురం మంజూరు జిల్లా, మక్కువ మండలం, శంబర గ్రామానికి చెందిన జాడ నారాయణమ్మ వయస్సు 69 ఏళ్లు . ఈమె భర్త మూడేళ్ల కిందట మరణించారు. ఈమె భర్త మరణించి మూడేళ్లు కావస్తున్నా ఈమెకు విడో పింఛన్ ఇంకా మంజూరు కాలేదు. అంతేకాదు ఈమె వయసు ప్రస్తుతం 69 సంవత్సరాలు అయినప్పటికీ వృద్ధాప్య పింఛనైనా మంజూరు కాకపోవడంతో తమ బతుకు భారంగా మారిందని ఈ వృద్ధ మహిళ ఆవేదన వ్యక్తం చేస్తుంది. పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అనేకమార్లు జిల్లా కలెక్టర్ వారి ప్రజా ఫిర్యాదుల విభాగానికి ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయిందని వృద్ధ మహిళ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పింఛన్ మంజూరు కొరకు మక్కువ ఎంపీడీవో కార్యాలయం చుట్టూ అనేకమార్లు తిరిగినప్పటికీ తమ గోడును ఎవరు వినిపించుకోలేదని ఆమె బోరున పిలిపిస్తున్నారు . ఈ నేపథ్యంలో సదరు మహిళ గోడును అధికారులు గుర్తించి ఆమెకు విడో పింఛన్ లేదా వృద్ధాప్య పింఛన్ అయినా మంజూరు చేసే ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.


# వై.యస్ జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటనను విజయవంతం చేయండి





**విశాఖపట్నం, జయజయహే**

విశాఖ జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె.కె రాజు అధ్యక్షతన విశాఖ పట్నం జిల్లా పార్టీ కార్యాలయంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా సమీక్ష సమావేశం జరిగింది.ఈసమావేశంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాధ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉత్తరాంధ్ర ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని మరి ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతానికి తలమానికం అయినటువంటి విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయడానికి ముందడుగు వేయడంతో పాటు, విద్యా రంగంలో ఎంతో ప్రతిష్టాత్మకమైనటువంటి ఆంధ్ర యూనివర్సిటీలో కనీస మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలం చెంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుతో చేలగాటమాడుతున్నారని ఎన్నో ఏళ్లుగా విశాఖపట్నం మహానగరంలో చిన్న చిన్న షాపులు పెట్టుకుంటూ జీవనం సాగిస్తున్నటువంటి ఎంతోమంది పేదవారి పొట్టను కొట్టి వాళ్ల బ్రతుకు జీవన ఆధారం అయినటువంటి బడ్డీలను ,షాపులను తొలగించి వారికి భవిష్యత్తు లేకుండా చేశారని ఈ రాష్ట్రంలో ప్రతి పేదవాడికి వైద్యం ,విద్య అందుబాటు లో ఉండాలని సంకల్పించి నాడు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలను ఈ రాష్ట్రానికి తీసుకొచ్చి నిర్మాణాలు చేస్తుంటే ఈకూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని పీపీపీ ద్వారా ప్రైవేటుపరం చేయడాన్ని తీవ్రంగా నిరసిస్తూ ఈ నెల అక్టోబర్-9వ తేదీన ఉదయం 9:00 గ "లకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి విశాఖ విమానాశ్రయానికి చేరుకొని అక్కడ నుండి రోడ్డు మార్గం ద్వారా నర్సీపట్నం చేరుకొని అక్కడ మెడికల్ కాలేజీ నిర్మాణాలను పరిశీలిస్తారని కావున వై.యస్ జగన్మోహన్ రెడ్డి పర్యటనను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి , సమన్వయకర్తలు మళ్ళ విజయ ప్రసాద్ ,వాసుపల్లి గణేష్ కుమార్ ,మొల్లి అప్పారావు , మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్ ,చింతలపూడి వెంకట రామయ్య ,జాన్ వెస్లీ అసెంబ్లీ నియోజకవర్గం పరిశీలకులు చింతకాయల సన్యసిపాత్రుడు , డిప్యూటీ మేయర్ కట్టమూరు సతీష్, సి.ఇ.సి సభ్యులు కోలా గురువులు, ఎస్. ఇ.సి సభ్యులు ఉరుకుటి అప్పారావు , బాణాల శ్రీనివాస రావు, డాక్టర్ సీఎంఏ జహీర్ అహ్మద్, పిన్నమరాజు సతీష్ వర్మ,ఐ.హెచ్.ఫరూకి, పోతిన హనుమత రావు, సీనియర్ నాయకులు,కార్పొరేటర్లు,రాష్ట్ర & జిల్లా కమిటీ,జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు,వార్డు అధ్యక్షులు,నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ద లీడర్ రామ్మోహన్ నాయుడు

**పత్తి సుమతి కళా తపస్వి**

**కేంద్ర పౌర విమానయాన శాఖ మాత్యులు కింజరాపు. రామ్మోహన్ నాయుడు**

**శ్రీకాకుళం నగరం, జయజయహే**

రచయిత్రి పత్తి సుమతి కళా తపస్వి అని, కేంద్ర పౌర విమానయాన శాఖ మాత్యులు కింజరాపు. రామ్మోహన్ నాయుడు అన్నారు. స్థానిక కేంద్ర మంత్రి కార్యాలయంలో రచయిత్రి పత్తి సుమతి రచించిన "ద లీడర్" పుస్తకావిష్కరణ కేంద్ర మంత్రి, సిక్కోలు యంగ్ డైనమిక్ లీడర్, కేంద్ర పౌర విమానయాన శాఖ మాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆవిష్కరించి మాట్లాడుతూ రచయితలకు, కళా రంగాలకు శ్రీకాకుళం ఒక వేదికని, ఒక పుడమితల్లి ఆరు నెలలు కష్టించి, తన మదిలో నుంచి జారవిడిచిన అక్షరాలు, మహా కావ్యరూపం దాల్చి పుస్తకరూపంలో మలిచిన తీరు మహోన్నతమని అన్నారు. శ్రీకాకుళం జిల్లా లో ఇంతటి మహానీయులు ఉన్నారని ఇప్పుడే తెలిసిందని, సుమతి రచయిత్రి కష్టానికి ప్రతిఫలం ద లీడర్ అనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. రచయత్రి పత్తి. సుమతి మాట్లాడుతూ నా ఆరు నెలల కళ నెరవేరిందని, అందుకు జిల్లా ఎన్విరాన్మెంట్ చైర్మన్ లయన్ పొన్నాడ. రవి కుమార్ సహకారం వెలకట్టలేనిదని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా ఎన్విరాన్మెంట్ చైర్మన్ లయన్ పొన్నాడ.రవి కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, రచయితలకు, కళారంగానికి కేంద్రమంత్రి కింజరాపు. రామ్మోహన్ నాయుడు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని, ఈ మహోత్తర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి ఈ పుస్తకాన్ని ఆవిష్కరించటంలో బాగమవ్వటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాభిమానులు పాల్గొన్నారు.

# ఈ నెల 14న ఉచిత మెగా వైద్యశిబిరం

**రాజమహేంద్రవరం , జయజయహే**

పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టు, బిసిఎన్, సిసిసి చానల్ సంయుక్త ఆధ్వర్యంలో అక్టోబర్ 14న కేబుల్ ఆపరేటర్లు, వారి కుటుంబ సభ్యులు, రాజమండ్రి ప్రెస్ క్లబ్ సభ్యులకు ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పంతం సత్యనారాయణ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పంతం కొండలరావు సోమవారం తెలిపారు . రాజమహేంద్రవరంలోని వై జంక్షన్ లోనీ ఆనం రోటరీ హాలులో ఉదయం 9.30 గంటలకు వైద్యశిబిరం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈశిబిరంలో గ్యాస్ట్రిక్ సమస్యలు, లివర్ సంబంధిత సమస్యలకు సంబంధించి వైద్యసేవలు పొందవచ్చని పేర్కొన్నారు. హైదరాబాద్ హైటెక్ సిటీ యశోదా ఆసుపత్రి సీనియర్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ కెవిస్ సోమశేఖర్ రావు ఈశిబిరంలో వైద్యసేవలు అందిస్తారన్నారు .అవసరమైన వారికి ఫైబ్రోస్కాన్, హెపటైటిస్ %-%బి, సి పరీక్షలు చేస్తారని వెల్లడించారు. శిబిరానికి హాజరయ్యే వారికి అల్పాహారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ సోమశేఖర్ రావు మీడియా సమావేశంలో పాల్గొంటారని కొండలరావు వెల్లడించారు. వైద్యసేవలు అవసరమైన వారు అక్టోబర్ 12 వ తేదీలోగా తమ పేర్లు దానవాయిపేట, మద్దూరి బిల్డింగ్స్ లోని సిసిసి కార్యాలయంలో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైద్యశిబిరానికి హాజరయ్యే వారు ఖాళీ కడుపుతో రావాలని సూచించారు. మరిన్ని వివరాలకు బి వెంకట్ ను 8978555312 నెంబర్ లో సంప్రదించాలని కొండలరావు విజ్ఞప్తి చేశారు. ఈనెల 14వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్య శిబిరం కొనసాగుతుంది. వైద్య పరీక్షలు ముందుగా రాజమండ్రి సీసీసీ ఛానల్ ఆఫీసులో లేదా 89 78 555 312 ఈ ఫోన్ నెంబర్ ద్వారా పేర్లను తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు..915417 2491, 770 216 3555.




# డాక్టర్ వెంకటేష్‌కు ఆర్ఎల్ ఠాకూర్ అవార్డు

**రాజమహేంద్రవరం, జయజయహే**

రాజమహేంద్రవరానికి చెందిన శాస్త్రవేత్త డాక్టర్ పిల్లి వెంకటేష్ ప్రతిష్టాత్మక డాక్టర్ ఆర్ఎల్ ఠాకూర్ అవార్డును అందుకోనున్నారు. నగరంలోని ఆల్కాట్ తోటకు చెందిన పిల్లి సత్యనారాయణ కుమారుడైన వెంకటేష్ కోల్కతాలోని సెంట్రల్ గ్లాస్ అండ్ సిరామిక్ రీసెర్చ్ సెంటర్లో సైంటిస్టా పని చేస్తున్నారు. సిరామిక్ విజ్ఞాన, సాంకేతికరంగాల్లో అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆయనను, జంషెడ్పూర్లోని టాటా స్టీల్ సంస్థలో ప్రిన్సిపల్ రీసెర్చర్గా పని చేస్తున్న అనుశ్రీ నాగ్లను సంయుక్తంగా ఈ అవార్డుకు ఎంపిక చేసినట్టు ఇండియన్ సిరామిక్ సొసైటీ గౌరవ కార్యదర్శి డాక్టర్ జితేందు మండల్ తెలిపారు. నవంబర్ 27న ముంబాయి ఐఐటీలో జరిగే ఇండియన్ సిరామిక్ సొసైటీ 89వ వార్షిక సదస్సు ప్రారంభ వేడుకలో డాక్టర్ వెంకటేష్ అవార్డును అందుకుంటారు.



# గజల్ శ్రీనివాసుడు

పుణ్య దంపతులైన నారసింహారావు, రత్నావళి ముద్దుబిడ్డగ టెక్కలి నందు జనియించి, మీదు మిక్కిలి తెలుగు గజల్ నాదేయని జనుల హృదయాలు ఝల్లుమనగ, దిక్కులు పిక్కటిల్లగ ప్రకటించి, పాలకొల్లు వాసియై, వాసిగాంచె నితడు

శ్రీ కేశిరాజు ఇంటిపేరును గజల్‌గా మార్చుకుని,
స్వయంకృషితో ఉన్నతశిఖరాలకెదిగి
సినారె ప్రకటిత వారసునిగ
ఖ్యాతిగనిన శ్రీనివాసుడు
తనదు నామమును సైతం
గజల్ గా మార్చి, గానకళా ప్రావీణ్యమున
జగమంతట కీర్తి గడించెన్!

తొలుతగ తెలుగు గడ్డపై
గజల్ ప్రక్రియకు ప్రాణము బోసి, కంజీర వాయిద్యముతోడ
మంజీర ఝరులు ప్రవహించగ..
గాన సరస్వతి వశము కాగ,
ప్రజలు పరవశము నొందగ
పండిత పామర జనులను
మంద్రమధుర స్వరమున అలరించెన్!

గానమనెడు మహాయజ్ఞమున
త్రివారము గిన్నిస్ పుటలకెక్కెన్,
నూట యిరువదియైదు భాషల
యందు పాడి, యశమును పొందెన్!
శాంతి యాత్రల సల్పుచు
అవనియంతట అహింసను బోధించగ నవ బోధిసత్త్వుడై
వివిధ దేశముల బర్యటించి
తెలుగువారి ఖ్యాతిని అఖిలముగా అవనిపై నిలిపెన్!

అంతర్జాతీయ యవనికపై
ఆంధ్రుని సామర్థ్యమును జూపెన్,
స్వరసుధా తరంగములతో
సకల జనుల మదిని గెలిచెన్!
పదముల పొందిక, భావముల లోతు
ఆతని గజళ్ళ జీవనాడులుగా
గాంధేయమార్గమే తనదని
గానముతో చాటిచెప్పెను!

కళారత్న బిరుదాంకితుడై
వన్నె తెచ్చెను తెలుగు తల్లికి,
అవనినంతట స్వరార్చన జేసి
నిలిచెను ఈ గజల్ చక్రవర్తి!

ఆంధ్ర సారస్వత పరిషత్తుకు సారధియై, సనాతన ధర్మపరిరక్షణ కోసం ముందడుగు వేసి, పురాతన ఆలయాల ఉద్ధరణ గావించె దైవ ప్రేరణగ తాలిబాన్, ముజాహిదీన్ ముష్కరుల క్రూరబుద్ధిని తన మార్గమైన శాంతి అహింసల తోడైన గానము తోడ మార్చబోయిన నేటి గాంధీ నితడు

ఇంటిపేరును సార్థకము జేసి
ఇలను ముంచెను తన గాన మధురిమన్...
ఘనాపాటి యైన గజల్ శ్రీనివాసుడా..
అందుకొనుము మా
అభినందనల్!
అవని యందు మీ కీర్తి ఆచంద్ర
తారార్కముగా
వెలుగు నొందగన్...!



- తిరుమలరావు పామరాజు
న్యాయవాది, భద్రాచలం

# కడప జిల్లాలో మరోమారు భారీ వర్షం

## మైదుకూరు ప్రాంతంలో నీట మునిగిన పంటలు

## పంట నీట మునగడంతో ఉల్లి రైతుల ఆందోళన

మైదుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం తెల్లవారు జాము నుండి పడినటువంటి అధిక వర్షానికి వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంటలు నీట మునగడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఉల్లి పంట సాగు చేసిన రైతులు ధరలు లేక ఒకవైపు అల్లాడుతున్నారు. ప్రస్తుతం తిరిగి వర్షానికి నీట మునగడంతో ఉల్లి గడ్డలు మాత్రం పనికిరావని దిగాలు చెందుతున్నారు. గత వారం రోజుల నుండి మినుము, వేరు శనగ, మొక్కజొన్న వంటి ఆరుతడి పంటలు సాగు చేసిన రైతుల పంటల పొలాల్లో నీరు అధికంగా వచ్చి చేరిందని విత్తనాలు దెబ్బతింటాయని ఆందోళన చెందుతున్నారు. సోమవారం తెల్లవారుజాము నుండి పడిన వర్షం వలన మైదుకూరు మండల పరిధిలోని తిప్పిరెడ్డిపల్లె, గంజికుంట, ఉత్సలవరం, వనిపెంట, చాపాడు మండల పరిధిలోని ద్వారకానగరం ,జడ్జీగారి కొట్టాలు గ్రామాల పరిధిలో గత వారం రోజులుగా సాగుచేసిన పంటలు నేలపాలయ్యాయి. సాగు ఖర్చులు పెరిగి వ్యవసాయం భారం అవుతుందని దానికి తోడు ప్రకృతి వైపరీత్యాల వలన విత్తనాలు, ఎరువులు దెబ్బతింటుండడంతో అధిక భారం అవుతుందని రైతులు పేర్కొంటున్నారు. ఈ ఏడాది ఉల్లి సాగు చేసిన రైతులు ధరలు లేక అల్లాడుతున్నారు. ప్రస్తుతం క్వింటా రూ.500 కు నామమాత్రంగా కొనుగోలు చేపడుతున్నారు. ప్రస్తుతం వర్షం పడడంతో ఉల్లిగడ్డలను సేకరించేవారు కనిపించే పరిస్థితి లేదని రైతులు పేర్కొంటున్నారు. వర్షానికి దెబ్బతిన్న పంటలను గుర్తించి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# రాష్ట్రాలను మింగేస్తున్న ఉచిత పథకాలు!

**ఉచిత పథకాలు, నగదు బదిలీలు రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా..తమ చేతికి ఎముక లేదన్నట్లుగా పాలకులు వ్యవహరిస్తున్నారు. తాజాగా ఎపిలో ఆటోడ్రైవర్లకుచేయూత కింద ఒక్కొక్కరికి 15వేలు జమ చేస్తున్నారు. డ్రైవర్లకు 15వేల పథకం ప్రారంభంలో ఓ మహిళా డ్రైవర్ తమ ఇంట్లో ఎన్ని ఉచిత పథకాలు అందుతున్నాయో తెలిపారు. ఒక ఇంట్లో ఉన్న వారందరకీ ఇలా నగదు అందితే రాష్ట్రం దివాళా తీయకుండా ఉంటుందా? దీనన్ని ఎలా సమర్థించుకుంటారు. జనసేనాని, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా ఈ పథకాలను సమీక్షించాలని కోరుకోవడం లేదా? ఇప్పటికే ఉభయ తెలుగు రాష్ట్రాలు దివాళా దిశగా పయనిస్తున్నాయి.**




ఒకవైపు ఉచిత పథకాలు, మరోవైపు రాజకీయ నాయకుల ఖర్చులతో రాష్ట్రాలు కుదేలవుతున్నా..ఎవరు కూడా పట్టించు కోవడం లేదు. ఉమ్మడి ఎపి విడిపోయాక కెసిఆర్, జగన్‌ల కారణంగా ఇప్పుడు దాదాపు రెండు రాష్ట్రాలు సుమారు 15 లక్షల కోట్ల అప్పుల్లో మకూరుకుపోయాయి. వీటికి వడ్డీలకు డబ్బులు కట్టలేకపోతున్నారు. నెలనెలా వేలకోట్లు వడ్డీలకే చెల్లిస్తున్నారు. డ్రైవర్లుకు 15వేలు, మహిళలందికీ ఉచిత బస్సులు, దరఖాస్తు చేసుకున్న ప్రజలందరికీ రేషన్ కార్డులు, కిలో రూపాయికి సన్న బియ్యం పథకాలు, ఆరోగ్యశ్రీలు, ఉచిత విద్యుత్, రైతుభరోసాలు, ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇక ఎంపిలు, ఎమ్మెల్యేలకు లక్షల్లో జీతాలు, రెండు పెన్షన్లు, రకరకాల ఖర్చులు, హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల్లో నేతల పర్యటనలు.. ఇవన్నీకలసి తడిసి మోపెడు అవుతున్నాయి. దారిద్య్ర రేఖకు ఎగువన ఉన్నవారు కూడా తెల్ల రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా చర్యలు లేవు. ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని నిర్మించాలనే విషయంలో కూడా శాస్త్రీయత పాటించడం లేదు. ఇందిరమ్మ ఇళ్లకోసం నిజమైన అర్హులు అన్నది పక్కకు పోయి నేతలు ఎంపిక చేసిన వారి పేర్లు ముందుకు వచ్చాయి. రాష్ట్రమంతటా దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలంటే రాష్ట్ర బ్జడెట్ కూడా సరిపోదు. అలాగని కొందరికి మాత్రమే ఇళ్లు కేటాయిస్తే మిగిలిన వారిలో అసంతృప్తి నెలకొంటుంది. అన్ని పథకాలనూ ఒకేసారి ప్రారంభించాలనుకుంటే ఫలితాలు ఇలాగే ఉంటాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆచరణ సాధ్యం కాని నిర్ణయాలు తీసుకుంటున్నారు. చంద్రబాబు కూడా తొలినాళ్లలో ఉచిత పథకాలకు దూరంగా ఉండేవారు. కానీ అధికార యావతో ఆయన కూడా ఉచిత పథకాలనే ఆశ్రయిస్తున్నారు. అధికార మత్తులో పడ్డవారికి రాష్ట్ర బాగోగులు పట్టడం లేదు. అవినీతి విషయంలో కూడా ప్రభుత్వాలపై విమర్శలు మొదలయ్యాయి. కొంతమంది మంత్రులు అపరిమిత అధికారాలను అనుభవిస్తుండగా, ప్రభుత్వంలో తమకు ప్రాధాన్యం లేకుండా పోతోందని శాసనసభ్యులు వాపోతున్నారు. ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. తెలంగాణలో ఇంకా నిరుద్యోగులకు ఉద్యోగాల జాతర అన్నది ఇచ్చిన హామీ మేరకు కార్య రూపం దాల్చడం లేదు. మొత్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా బాలారిష్టాలను అధిగమించలేదన్నది సుస్పష్టం. ఈ క్రమంలో ప్రజల్లో ప్రభుత్వం పట్ల అసంతృప్తి మెల్లగా వ్యాపిస్తోంది. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఏంజరిగిందో చెప్పడానికి పెద్దగా ఏమీ లేదు. సమగ్రప్రణాళిక చేయకుండా కొన్ని కార్యక్రమాలను హడావిడిగా అమలు చేయడం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై విమర్శలు వస్తున్నాయి. పథకాలను విశ్లేషించడం లేదు. కేవలం కిలో రూపాయికే సన్నబియ్యం గురించి గొప్పలు చెబుతున్నారు. వడ్డీలు తగ్గించుకునే ప్రయత్నాలు అటు చంద్రబాబు, ఇటు రేవంత్ రెడ్డిలు చేయడం లేదు. ఉచిత పథకాలను గొప్పగా చెబుతున్నారు. పెన్షన్ల పంపిణీకి నెలనెలా చంద్రబాబు హెలికాప్టర్లు వేసుకని ఊరేగుతున్నారు. తెలంగాణలో దాదాపు రూ.25వేల కోట్ల మేర రుణమాఫీ చేసినా ఆశించిన రాజకీయ ప్రయోజనం నెరవేర లేదు. వరదలు వస్తే సకాలంలో ఆదుకోవడం లేదు. రోడ్లు గుంతలు పడిపోతే బాగు చేయడం లేదు. ఇటీవలి వరదల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కేంద్రంపై ఆధారపడడం తప్ప రాష్ట్రప్రభుత్వం పెద్దగా చేసిందేమీ లేదు. అందుకే రైతులు కూడా సంతృప్తిగా లేరు. రేషన్ కార్డుల పంపిణీ వ్యవహారంలో, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు స్వీకరణలో కూడా సరైన కసరత్తు జరగలేదు. ఎపిలో పేదలకు ఇళ్ల విషయం లోనూ ఇదే జరుగుతోంది. అక్కడంతా అమరావతి, పోలవరం చుట్టూ చంద్రబాబు ప్రదక్షిణ చేస్తున్నారు. చీప్ లిక్కర్ కేసులో ఇప్పుడు సొంతపార్టీ నేతలే దొరకడంతో తెలుగుదేశం ఇరకాటంలో పడింది. గతంలో ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ అధికారంలో ఉన్నప్పుడు వారు అపరిమిత అధికార దర్పాన్ని ప్రదర్శించారు. అవినీతిని ప్రోత్సహించారు. అప్పులు చేసి రాష్ట్రాలను ఆర్థికంగా దివాళా తీయించారు. డబ్బులను పందేరం చేసి ఓట్లను కొనాలని చూశారు. అయినా ప్రజలు గెలిపించలేదు. ఇప్పుడు చంద్రబాబు, రేవంత్ అదే పనిచేస్తున్నారు. ఇలాంటి పథకాలను సమీక్షించాలి. ఆర్థికంగా దెబ్బతీస్తున్న పథకాలను అదుపులోకి తేవాలి. ఉచిత పథకాలను రద్దుచేయాలి. లేదా క్రమబద్ధీకరించాలి. ముఖ్యమంత్రులు ఇప్పటికైనా పరిస్థితులను మదింపు చేసుకొని తగు దిదిద్దుబాటు చర్యలు చేపట్టని పక్షంలో పరిస్థితి చేయి దాటిపోయినా ఆశ్చర్యపోవాల్సింది ఉండదు. తెలంగాణలో అధికారంలోకి రావాలని భారతీయ జనతా పార్టీ కలలు కంటోంది. కానీ ఉచిత పథకాలు, ఆర్థిక దుబారాపై మాట్లాడడం లేదు. గతంలో సుప్రీం కోర్టు పలు సందర్భాల్లో ఉచిత పథకాలపై అనేక హెచ్చరికలు చేసింది. ఇది అనుసరించి సమీక్షించుకునే సమయంగా చూడాలి. లేకుంటే తెలుగు రాష్ట్రాలు మరింత దివాళా తీసి జీతాలు కాదుకదా దేనీకీ డబ్బులు లేకుండా వద్దలు కట్టుకుంటూ కూర్చునే దుస్థితి రాగలదు.

# వరుసగా రెండోరోజూ ట్రాఫిక్ జామ్

## హైదరాబాద్-విజయవాడ రహదారిపై ఇక్కట్లు

## ఎల్‌బి నగర్ మెట్రో వద్ద కిలోమీటర్ వరకు ప్రయాణికుల క్యూ

దసరా సెలవులకు వెళ్లిన వారు తిరిగి రావడంతో వరుసగా రెండోరోజూ విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. నల్గొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర రాకపోకలు స్తంభించిపోయాయి. దీంతో వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పెద్దకాపర్తి, చిట్యాల వద్ద వంతెన నిర్మాణ పనుల వల్ల ఈ సమస్య ఏర్పడింది. దసరా సెలవుల తర్వాత ప్రయాణికులు నగర బాట పట్టడంతో వాహనాల రద్దీ నెలకొంది. మరోవైపు పంతంగి టోల్ ప్లాజాతో పాటు చౌటుప్పల్, దండు మల్కాపురం వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పోలీసులు వాహనాల రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నం చేసారు. హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ చింతలకుంట నుంచి కొత్తపేట వరకు భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది.




చింతలకుంట పైవంతెనపై ట్రావెల్స్ బస్సులు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌జామ్ కారణంగా కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. దసరా పండుగ సెలవులు ముగియడంతో ప్రజలు హైదరాబాద్ తిరిగి చేరుకుంటున్నారు. దీంతో ఎల్బీనగర్ పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఎంతకూ వాహనాలు కదలక పోవడంతో జనం మెట్రో రైలును ఆశ్రయించారు. దీంతో ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ వద్ద ప్రయాణికులు కిక్కిరిసిపోయారు. ఈ నేపథ్యంలో మెట్రో సిబ్బంది ప్రయాణికులను క్యూ పద్ధతిలో పంపిస్తున్నారు. జిల్లాల నుంచి వచ్చిన వారితోపాటు ఆఫీసులు, వివిధ పనుల నిమిత్తం వెళ్లేవారు పెద్ద సంఖ్యలో ఉండటంతో కిలోమీటర్ మేర క్యూలైన్‌లో నిల్చున్నారు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. క్యూలైన్ నుంచి ప్లాట్‌ఫారం వద్దకు చేరేందుకు సుమారు రెండు గంటల సమయం పడుతున్నది. మరోవైపు చౌటుప్పల్ హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నల్లగొండ జిల్లా చిట్యాల నుంచి పెద్దకాపర్తి వరకు వాహనాలు నిలిచిపోయాయి. దసరా సెలవుల తర్వాత ప్రయాణికులు నగరబాట పట్టడంతో వాహనాల రద్దీ నెలకొంది. మరోవైపు పంతంగి టోల్ ఎ÷-లాజాతో పాటు చౌటుప్పల్, దండు మల్కాపురం వద్ద వాహనాలు నెమ్మదిగా కదిలాయి. పోలీసులు వాహనాల రద్దీని క్రమబద్ధీకరించే ప్రయత్నం చేస్తున్నారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

## హైదరాబాద్ పాతబస్తీ విద్యార్థి దుర్మరణం

అమెరికాలో హైదరాబాద్‌కు చెందిన మరో వ్యక్తి మృతిచెందారు. మూడు రోజుల క్రితం డల్లాస్‌లో దుండగుడి కాల్పుల్లో మీర్‌పేట వాసి పోలే చంద్రశేఖర్ మరణించిన విషయం తెలిసిందే. తాజాగా చికాగోలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చంచల్‌గూడకు చెందిన షెరాజ్ మెహతాబ్ మొహమ్మద్ (25) చనిపోయారు. ఆదివారం ఇల్లినాయిస్ ఈవెన్‌స్టన్ వద్ద జరిగిన ప్రమాదంలో అక్కడికక్కడే మరణించినట్లు తెలుస్తున్నది. విషయం తెలసుకున్న అతని కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఉన్నత అవకాశాల కోసం తమ కుమారుడు అమెరికాకు వెళ్లి చనిపోయాడంటూ షెరాజ్ తండ్రి అల్తాఫ్ మొహమ్మద్ కన్నీటిపర్యంతమయ్యారు. మృతదేహాన్ని ఇక్కడికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని వెల్లడించారు. చంద్రశేఖర్ చనిపోయాడన్న వార్త తెలిసి 48 గంటలు గడువకముందే అమెరికాలో మరో హైదరాబాదీ మృతిచెందడం గమనార్హం. కోటి ఆశలతో ఉన్నత చదువులు చదివేందుకు అమెరికా వెళ్లిన హైదరాబాద్ విద్యార్థి విగతజీవిగా మారాడు. తమ కుటుంబంలో వెలుగు నింపుతాడనుకున్న కుమారుడి మృతితో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. హైదరాబాద్‌లో బీడీఎస్ చదివి ఎండీఎస్ చదివేందుకు అమెరికా వెళ్లిన మీర్‌పేట వాసి పోలే చంద్రశేఖర్(27) డాలస్‌లో దుండగుడి కాల్పుల్లో మరణించాడు. ఫుల్‌టైమ్ జాబ్ కోసం వెతుక్కుంటూనే డాలస్‌లోని గ్యాస్ ఫిలింగ్ స్టేషన్‌లో పార్ట్‌టైమ్ జాబ్ చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి విధుల్లో ఉన్న సమయంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి(నల్లజాతీయుడు) అకస్మాత్తుగా వచ్చి, కాల్పులు జరిపినట్టు తెలిసిందని చంద్రశేఖర్ తల్లిదండ్రులు చెప్తున్నారు. దీంతో తమ కుమారుడు అక్కడికక్కడే మృతి చెందాడని యూఎస్ అధికారులు సమాచారం ఇచ్చారని తెలిపారు. ఘటనపై అమెరికాలోని తెలుగు అసోసియేషన్ ప్రతినిధులు అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేసి, దర్యాప్తు వేగవంతం చేయాలని కోరినట్టు చెప్పారు. పెద్ద చదువులు చదువుకొని గొప్పగా తిరిగి వస్తారనుకున్న తమ కుమారులు విగతజీవులుగా మారడంతో ఇరు కుటుంబాలు కన్నీరుమున్నీరయ్యాయి.



# స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ






- విశాఖ అద్భుత నగరం.. నేచురల్ సిటీ
- దీన్ని పరిశుభ్రంగా ఉంచుకోవటం మన బాధ్యత
- వినూత్న పద్ధతులు చేపట్టాల్సి ఉంది
- కాన్సర్ అంశంలో విశాఖ మొదటి స్థానంలో ఉండటం విచారకరం
- కాన్సర్ మహమ్మారి నుంచి తప్పించుకోవాలంటే మంచి ఆహారపు అలవాట్లు ముఖ్యం
- పర్యాటకంగా విశాఖ నగరం మరింత అభివృద్ధి సాధించాల్సి ఉంది
- నైట్ 1.00 గంట వరకు హొటల్స్ ను కొనసాగించాలి
- విశాఖ నగరం మరింత ప్రగతి సాధించేందుకు వినూత్న నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది

విశాఖపట్నం, జయజయహే



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా వి.ఎం.ఆర్.డి.ఎ. చిల్డ్రన్ ఏరీనాలో అట్టహాసంగా స్వచ్ఛ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ నగరం ఎంతో సుందరమైన నగరం అని,దీన్ని అత్యంత సుందరంగా, శుభ్రత కలిగిన నగరంగా విశాఖ ఉండే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. అతి త్వరలో భారత దేశంలో నెంబర్ వన్ శుభ్రత కలిగిన నగరంగా విశాఖ ఉండే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీ శ్రీ భరత్ , ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు , రాష్ట్ర చైర్మన్ బాబ్జి , జీవీఎంసీ డిప్యూటీ మేయర్ దల్లి గోవింద రాజు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్లు నాగలక్ష్మి, రాము, పలువురు కార్పొరేటర్లు, జీవీఎంసీ అదనపు కమిషనర్లు, జీవీఎంసీ అధికారులు, వివిధ విభాగాల జిల్లాస్థాయి అధికారులు, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు.



## సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం

అనకాపల్లి, జయజయహే

దేశ ప్రజలకు చేయూత ఇచ్చే విధంగా దేశ ప్రగతికి బాట వేసే విధంగా చేనేత కార్మికుల అభివృద్ధి సాధించే విధంగా జిఎస్టి 12% నుంచి 5% తగ్గింపు చేనేత జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చేనేత వ్యాపార రెట్టింపు అభివృద్ధి పరిచే విధంగా అలాగే ఆదాయ రెట్టింపు పరిచేందుకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ డబల్ ఇంజిన్ సర్కార్ ఏపీలో డబుల్ బెనిఫిట్స్ సూపర్ సిక్స్ %ఁ% జీఎస్టీ 2:0 పేద మధ్య తరగతి వర్గాలకు ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పెట్టుబడులు ప్రోత్సహించే విధంగా వ్యవసాయ విద్య చేనేత వ్యాపార రంగానికి సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం అని స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. స్థానిక ఆర్ఓ ఆఫీస్ నందు ఆంధ్రప్రదేశ్ కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ వారు ఏర్పాటు చేసిన వాణిజ్య ప్రచార అవగాహన సదస్సు ప్రదర్శన మరియు కొనుగోలు స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య అతిథిగా కొణతాల రామకృష్ణ జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ జాయింట్ కలెక్టర్ జాహ్నవి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రతి చోట జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా అనకాపల్లిలో కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఇక్కడ ఏర్పాటుచేసిన చేనేత వస్త్రాలు స్టాల్స్,ఇతర స్టాల్స్ నేను సందర్శించి వ్యాపారుల కష్టసుఖాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీష్ ,రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు ద్వారపరెడ్డి పరమేష్ అనకాపల్లి జోనల్ కమిషనర్ ఆంధ్రప్రదేశ్ కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు



## గిరిజన ప్రాంత ప్రజలకు చేయూతనిచ్చే కార్యక్రమాలను కొనసాగిస్తాం

జెసిఐ శ్రీకాకుళం సన్‌రైజర్స్

సీతంపేట, జయజయహే

గిరిజన ప్రాంత ప్రజలకు చేయూతనిచ్చే కార్యక్రమాలను కొనసాగిస్తామని, జెసిఐ శ్రీకాకుళం సన్‌రైజర్స్ అధ్యక్షులు జెఎఫ్ఎం ప్రవీణ్ కుమార్ సింగూరు తెలిపారు. జెసిఐ శ్రీకాకుళం సన్‌రైజర్స్ ఆధ్వర్యంలో సీతంపేట మండలం, జిల్లేడుపాడు గ్రామంలో ఉచిత వైద్యశిబిరం, వస్త్రవిరాళ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో జెసి సెనేటర్ చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వినోద్ కుమార్ కూర్మాన, జెసి డాక్టర్ మదనిక పోల గైనకాలజిస్ట్, దంతవైద్యులు శ్రీ చందన పోల, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ డి.స్వామినాయుడు పాల్గొని గిరిజన ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారని ప్రవీణ్ కుమార్ సింగూరు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జెసిఐ సలహా సభ్యురాలు గీతా శ్రీకాంత్, సభ్యులు జగదీష్, దామోదర్, అర్జున్, ఆకాష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని, గ్రామస్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించి, అవసరమైన ఔషధాలు పంపిణీ చేయడం జరిగిందని, ఇందులో భాగముగా గిరిజనులకు వస్త్రాలను అందించామన్నారు. ఈ సందర్భంగా గ్రామ స్థాయిలో సహకారం అందించిన క్రాఫ్ట్ సంస్థకు, జెసిఐ శ్రీకాకుళం సన్‌రైజర్స్ సభ్యుల బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ వైద్య, వస్త్ర వితరణ కార్యక్రమంలో జెసిఐ శ్రీకాకుళం సన్‌రైజర్స్ సభ్యులు, వైద్యులు, సీతంపేట గిరిజన ప్రజలు, క్రాఫ్ట్ సంస్థ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూలు సందర్శించిన ఎంపీడీవో





మక్కువ, జయజయహే

మండలంలో ములక్కాయ వలస మోడల్ స్కూలు ను మక్కువ ఎంపీడీవో ఎన్ అర్జునరావు సోమవారం నాడు సందర్శించారు. జిల్లా కలక్టర్ వారి ఆదేశాల మోడల్ స్కూలు ను సందర్శించి పిల్లల హాజరు, భోజన సదుపాయం , టోయిలెట్స్ పరిశీలించారు . విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడమే గాక, విద్యార్థుల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ ఎన్ స్వర్ణలత కు సూచనలు సూచించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ సూర్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి వారు పాల్గొన్నారు.



## నేడు రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- కర్నూలులో రాష్ట్రస్థాయి జయంత్యోత్సవం
- తరలిరానున్న మంత్రులు, ప్రజాప్రతినిధులు

అమరావతి, జయజయహే

నేడు మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్నారు. కర్నూలులో రాష్ట్ర స్థాయి జయంత్యోత్సవం నిర్వహించ నున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. గతేడాది నుంచి మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తూ వస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయిస్తూ ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. అక్టోబర్ ఏడో తేదీన మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ కలెక్టర్ల నేతృత్వంలో వాల్మీకి జయింతిని నిర్వహించనున్నామన్నారు. కర్నూలులో రాష్ట్ర స్థాయి వాల్మీకి జయంత్యోత్సవాన్ని చేపట్టనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఈ కార్యక్రమానికి మంత్రి టీజీ భరత్ సహా పలువురు ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారన్నారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని యువగళం పాదయాత్రలో మంత్రి లోకేశ్‌కు అప్పట్లో భారీ సంఖ్యలో వినతులు అందాయన్నారు. ఈ నేపథ్యంలో బీసీల ఆత్మగౌరవానికి ప్రాముఖ్యతనిస్తూ, ఇచ్చిన హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర పండుగగా వాల్మీకి జయంతిని నిర్వహించాలని నిర్ణయం తీసుకుందని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

## పైడితల్లమ్మ జాతరకు ప్రత్యేక బస్సులు

విజయనగరం, జయజయహే



పైడితల్లి అమ్మవారి పండగ నేపథ్యంలో ఇతర ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి జి. వర లక్ష్మి తెలిపారు. 07.10.2025 న 80 బస్సులు, 08.10.2025 న 30 బస్సులను విశాఖపట్నం, సింహాచలం, అనకాపల్లి, శ్రీకాకుళం, చీపురుపల్లి, పాలకొండ, సాలూరు, పార్వతీపురం, ఎస్.కోట, రూట్లలో తిప్పుటకు ఏర్పాటు తెలియజేశారు .భక్తులు అందరు ఆర్ టి సి బస్సులను ఉపయోగించవలసినదిగా కోరుచున్నారు.



## టమోటా రైతులకు అండగా ఉంటాం

-రైతులు ఆందోళన చెందొద్దని హామీ ఇచ్చిన మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి, జయజయహే

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు టమోటా ధరలపై రైతులకు భరోసా ఇచ్చారు. ఏవైనా ఇబ్బందులు తలెత్తినపుడు, రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ఆదివారం రాప్తాడు మార్కెట్‌లో టమోటా ధరలు గరిష్టం రూ.18, కనిష్టం రూ.9, మోడల్ ధర రూ.12గా ఉన్నాయి. 30-40 మెట్రిక్ టన్నుల సరుకు పత్తికొండ మార్కెట్‌కు వస్తుందని, దసరా సెలవుల కారణంగా 10 టన్నులు అదనంగా చేరినట్లు, రోడ్లపై 2వ గ్రేడ్ క్వాలిటీ టమాటాలు వేసి గందరగోళం సృష్టించబడినట్లు మంత్రి వివరించారు. ఇప్పటివరకు 10 మెట్రిక్ టన్నుల టమోటాలను వివిధ రైతు బజార్లకు పంపించామని, ఈ రోజు పత్తికొండ మార్కెట్ నుంచి 10 మెట్రిక్ టన్నులు చిత్తూరు ప్రాసెసింగ్ యూనిట్‌కు, 15 మెట్రిక్ టన్నులు రైతు బజార్లకు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రకు సరుకు వర్షాల కారణంగా తగ్గిన నేపథ్యంలో, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల టమాటా అమ్మకాలు మందగించాయని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. ప్రస్తుతం టమాటాలకు ట్రెండింగ్ ధర బట్టి రైతులకు మంచి ధర లభిస్తోంది. ఏవైనా ఇబ్బందులు తలెత్తితే ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులను ఆదుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

# వైసిపిని మళ్లీ అధికారంలో తీసుకురావడమే లక్ష్యం

## 9వ తేదీ లోగా బూత్ కమిటీలను పూర్తిచేయండి!

## మెడికల్ కాలేజ్‌ల ప్రైవేటీకరణ పెద్ద స్కాం...

## జగనన్న రాకతో కళ్ళు తెరుస్తారు...

## దక్షిణ సమన్వయ కమిటీలో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్

ప్రత్యేకప్రతినిధి, జయజయహే



గత వైసీపీ సర్కార్ హయంలో జగన్మోహన్ రెడ్డి నెలకొల్పిన 17 మెడికల్ కాలేజీల స్థాపన చరిత్రలో నిలిచిపోతుందని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ పేర్కొన్నారు. ఆసీలమెట్ట దక్షణ వైయస్సార్సీపి కార్యాలయంలో సోమవారం ఉదయం దక్షిణ వైసీపీ శ్రేణులతో కలిసి సమన్వయ కమిటీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ఈ కాలేజీల ప్రైవేటీకరణ, పి పి పి విధానం చంద్రబాబు స్కామ్ లో ఇదొక నాటకమన్నారు. కాగా, స్పీకర్ అయ్యన్న పాత్రుడు నర్సీపట్నం మాకవర పాలెం లోని మెడికల్ కాలేజీకి జీ వో లేదని చెప్పడం అవివేకం అని మండి పడ్డారు. ఈ నెల 9 వ తేదీన మాజీ సి ఎం జగన్ అక్కడికి వచ్చినపుడు ఈ జీ వో చూపించి స్పీకర్ కళ్ళు తెరిపిస్తామని అన్నారు. మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైసీపీని మళ్లీ అధికారంలో తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పనిచేసి, ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై మెడలు వంచాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ లంగ్స్ పేరుతో విశాఖలో 42 వేల మంది చిరు వ్యాపారులు కడుపు కొట్టారన్నారు. ఓటు వేసి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు అధికారంలోకి తీసుకువచ్చినందుకు పేద పాటు అన్ని వర్గాల ప్రజలు ఇప్పుడు లబోదిబో మంటున్నారని అన్నారు. దక్షిణ నియోజకవర్గంలో అనేకమంది చిరు వ్యాపారులు నష్టపోయారని, వారందరికీ హాకర్స్ జోన్స్ ఏర్పాటుచేసి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. సొంత కాళ్లపై నిలబడాలనుకున్న మహిళలను కూడా ఈ ప్రభుత్వం వేదించడం సిగ్గుచేటు అన్నారు. అమరావతి కోసం విశాఖను చంద్ర బాబు పణంగా పెడుతున్నారని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఉత్తరాంధ్ర ప్రాంతం మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని వాసుపల్లి విమర్శించారు. విశాఖ సంపదను అమరావతికి తీసుకుపోతున్నారని ఆరోపించారు. అధికార వ్యామోహంతో రెచ్చిపోతున్న కూటమి నేతలకు ప్రజలే త్వరలో బుద్ధి చెబుతారని వాసుపల్లి అన్నారు. దక్షిణ నియోజకవర్గంలో త్వరితగతిన బూత్ కమిటీలు వేయాలని నేతలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాసుపల్లి తో పాటు రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, దక్షిణ నియోజకవర్గ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతో స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధ్యం






అనకాపల్లి , జయజయహే


చెత్త నుండి సంపద తయారు చేయవచ్చు అని చాటి చెప్పిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారిది ఆ క్రెడిట్ , అన్ని వృత్తులలో కన్నా పారిశుధ్య కార్మికులు వృత్తి కఠినమైనదని గౌరవమైనది కూడాను అని స్థానిక శాసనసభ్యు లు కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు స్థానిక రింగ్ రోడ్డు లో గల పెంటకోట కళ్యాణ మండపం హాల్లో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి పట్టణంలో అనకాపల్లి జిల్లా స్వచ్ఛభారత్ అవార్డ్స్ కార్యక్రమం ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తయారు చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని విధి నిర్వహణలో ప్రతిభ చూపిన పారిశుధ్య కార్మికులకు గ్రామ పంచాయతీ సిబ్బందికి ఉద్యోగులకు స్వచ్ఛభారత అవార్డులు స్థానిక ఎమ్మెల్యే కొనతాల రామకృష్ణ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు వారు చేసే పని మరెవరు చేయలేరని ఎంతో కఠినమైన దుర్గంధమైన చెత్తను మురికి కాలువలను శుభ్రం చేయడంలో వీరికి ఎవరు సాటి రారని వీరు చేసే పని మరెవరు చేయలేరని అలాంటి వారికి ఈ రోజున సన్మానించడం ఆనందంగా ఉందని ఆమె పేర్కొన్నారు మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే పేల గోవింద సత్యనారాయణ, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ ,రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్బవరపు గణేష్, 84 వ వార్డు కార్పొరేటర్ మాదం శెట్టి నీల బాబు, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బి శ్రీనివాసరావు జిల్లా అధికారులు కార్పొరేషన్ డైరెక్టర్లు కూటమి పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా తయారీ, రవాణా, అమ్మకాలపై ఫిర్యాదు కోసం కాల్ సెంటర్-14405

## జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

రాజమహేంద్రవరం, జయజయహే:

తూర్పు గోదావరి జిల్లా పరిసర ప్రాంతాల్లో ఎవరైనా నాటు సారా తయారు చేసినా, రవాణా చేసినా, అమ్మకాలు జరిపినా వెంటనే కాల్ సెంటర్ 14405 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్న సమీక్ష సమావేశంలో ఆమె - ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, అందువల్ల ప్రజలు ధైర్యంగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేసారు. నాటు సారా నిర్మూలన - ప్రజారోగ్యం కోసం ప్రభుత్వ మిషన్ పని చేస్తోందని జిల్లా కలెక్టర్ పేర్కొంటూ, నాటు సారా సేవించడం వల్ల వ్యక్తి ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతుందని, ముఖ్యంగా శరీరంలోని ప్రధాన అవయవాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. నాటు సారాను నిర్మూలించేందుకు ప్రభుత్వం "నవోదయం 2.0" అనే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టిందని,



దీని లక్ష్యం ప్రజారోగ్య పరిరక్షణతో పాటు ఆర్థిక, సామాజిక శ్రేయస్సు ను కాపాడడమేనని ఆమె తెలిపారు. జిల్లాలో 19 మండల స్థాయి కమిటీలను , 240 గ్రామస్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. నాటు సారా తయారీ, నిల్వ, రవాణా లేదా విక్రయాలపై ఎవరైనా సమాచారం అందించిన యెడల 14405 నంబరుకు కాల్ చేయవచ్చని, ఆ ఫిర్యాదుల ఆధారంగా ఎక్సైజ్ శాఖ ద్వారా తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. నవోదయం 2.0 కార్యక్రమం కింద జిల్లాలో ఇప్పటివరకు 313 అవగాహన సమావేశాలు నిర్వహించినట్లు, 63 దత్తత అధికారులు నియమించినట్లు జిల్లా ఎక్సైజ్ అధికారి సిహెచ్ లావణ్య తెలిపారు. మండల, గ్రామ స్థాయి కమిటీలు ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, నాటు సారా నిర్మూలన దిశగా కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై. మేఘ స్వరూప్, అదనపు ఎస్పీ ఏవీ సుబ్బరాజు, జిల్లా ఎక్సైజ్ అధికారి సిహెచ్ లావణ్య, ఆర్డీవోలు కృష్ణ నాయక్, రాణి సుస్మిత, డీఆర్డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. వి. వి. ఎస్. మూర్తి, డిఎస్‌వో వి. పార్వతి, డిఎంహెచ్‌వో కె. వెంకటేశ్వరరావు, డి ఐ పీఆర్వో కే లక్ష్మీ నారాయణ, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ బి. శశాంక, ట్రైబల్ ఆఫీసర్ కే ఎన్ జ్యోతి, ఎక్సైజ్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# 8న సినీ సంగీత విభావరి

## పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే వెలగపూడి

ప్రత్యేకప్రతినిధి, జయజయహే

నగరానికి చెందిన సాంస్కృతిక సంగీత సంస్థ స్వర కళానిధి ఆధ్వర్యంలో ఈ నెల 8 న జరగనున్న సినీ సంగీత విభావరికి సంబందించిన పోస్టర్ ను సోమవారం ఉదయం ఎంవీపీ కోలనీలోని తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రైల్వే ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 8 వ తేదీన సాయంత్రం 6 గంటలకు ద్వారకా నగర్ విశాఖ పౌర గ్రంధాలయంలో సోమేశ్ సంగీత నిర్వహణలో చిగురులు వేసిన కలలన్ని శీర్షికన సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇందులో ప్రఖ్యాత గాయనీ గాయకులు పాల్గొంటారన్నారు. ప్రవేశం ఉచితమని అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైల్వే విశ్రాంత అధికారి డిసిఎ నాయుడు, గాయకులు పెమ్మరాజు రామారావు, పుండరీ కుమార్ హాజరయ్యారు.



# పాఠశాల భవనం ప్రారంభం

## సర్పంచ్ సునీత

డుంబ్రిగూడ, జయజయహే

మండలంలోని గసబ గ్రామం లో 4లక్షల రూపాయాలతో పాఠశాల భవనం నిర్మాణం చేసి. ఘనంగా పాఠశాల భవనం ప్రారంభించారు. గసబ పంచాయతీ సర్పంచ్ పాంగి సునీత, ఎంపిటీసి వంతల జెమ్మ, మాజీ సర్పంచ్ పాంగి సురేష్ కుమార్, వార్డ్ సభ్యులు పాంగి సత్యనారాయణ, డొడక సీతమ్మ, కృష్ణ, పాంగి గోపాల్, పాంగి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఫీసా అధ్యక్షులు, కార్యదర్శులు, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయించి పాఠశాల భవనం నిర్మాణం చేశామని చెప్పారు. త్రాగు నీరు, వీధి ధీపాలు, పారిశుధ్య పనులకు నిధులు కేటాయించామని చెప్పారు.



## అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ చొరవతో

# అనకాపల్లి తిరుపతి ప్రత్యేక రైలు ప్రారంభం

అనకాపల్లి , జయజయహే

అనకాపల్లి నుంచి తిరుపతికి నేరుగా రైలు సౌకర్యం కల్పించాలని జిల్లా ప్రజల తరఫున పలువురు స్వచ్ఛంద సంఘాలు అసోసియేషన్ సభ్యులు చేసిన అభ్యర్థనలపై సూచనలపై రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ప్రత్యేక శ్రద్ధ చేసుకుని ఈ రైలును ఏర్పాటు చేయడంలో సఫలీకృతం అయ్యారని ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు ప్రజా సంఘాల నాయకులు హర్షిస్తున్నారు. రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్గా ఇప్పటికే పలుమార్లు రైల్వే అధికారులతో నిరంతరం ఫాలో అప్ చేస్తూ సంబంధిత శాఖలతో సమన్వయం చేసి అనకాపల్లి ప్రజలకు చిరకాల కోరిక నెరవేర్చిన ఘనత అయినదని ప్రజలు హర్షిస్తున్నారు. ఎంపీ సీఎం రమేష్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు కూడా తెలియజేసుకుంటున్నారు ఈనెల ఆరో తేదీ సోమవారం నుండి ప్రతివారం ఒకరోజు అనకాపల్లి తిరుపతి ఈ ప్రత్యేక రైలు నడవనుంది అని రైల్వే అధికారులు తెలియజేశారు.

## ఇద్దరు ఏపీ వాసులకు

# ఎన్ఎస్ఎస్ అవార్డులు

## ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపదీముర్ము

జయజయహే

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు యువకులు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) అవార్డులు అందుకున్నారు. సోమవారం ఇక్కడి రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో నెల్లూరు విక్రమ్ సింహపురి యూనివర్సిటీకి చెందిన ఎన్ఎస్ఎస్ స్వయంసేవక్ ఎం.పృథ్వీరాజ్, నెల్లూరు నారాయణ డెంటల్ కళాశాల ఎన్ఎస్ఎస్ స్వయంసేవక్ డి.జిష్ణురెడ్డి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతులమీదుగా 2022-23 సంవత్సరానికి సంబంధించి 'మై భారత్-జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)' అవార్డులు అందుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేసే వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో క్రియాశీలకంగా పాల్గొనడంతోపాటు, విభిన్న సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినందుకు వీరికి ఈ అవార్డులు ప్రదానం చేశారు. రూ.లక్ష చొప్పున నగదు బహుమతి, ప్రశంసాపత్రం అందజేశారు.

# సూపర్ జీఎస్టీతో పేద, మధ్య తరగతి వారికి మేలు

### ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, జయజయహే:**

కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్యతరగతి వర్గాలకు గొప్ప ఉపశమనం కలిగిస్తాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 245 డివిజన్లో కూటమి నాయకులతో కలిసి సూపర్ జివిస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్లోని దుకారణాలు, ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందచేసి సూపర్ జివిస్టీ- సూపర్ సేవింగ్స్ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ జీఎస్టీతో ప్రజలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందన్నారు. "జీఎస్టీ సంస్కరణలతో మేక్ ఇన్ ఇండియాకు ఊతమిస్తూ, భారతీయ బ్రాండ్లు గ్లోబల్ మార్కెట్లో పోటీ పడే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. దేశీయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతారని, ఈ సంస్కరణలు ప్రతి ఇంటికీ లాభం కలిగిస్తాయి," అని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎలా మేలు జరిగిందో, అదే విధంగా ప్రస్తుత సంస్కరణలతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సూపర్ జీఎస్టీగా మార్చిందని.. దీని ద్వారా కూడా ప్రజలకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతుందన్నారు. టీడీపీ నగర అధ్యక్షులు మజ్జి రాంబాబు మాట్లాడుతూ జీఎస్టీ 2.ఓ కింద అనేకమైన స్లాబ్స్ ఏద్కెతే ఉన్నాయో మధ్యతరగతి, దిగు మధ్యతరగతి వారికి చాలా ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. కిరాణా సామాగ్రి గతంలో ఉన్న శ్లాబ్ను తగ్గించడం జరిగిందని, కొన్నింటిపై జివిస్టీ తీసివేయడం జరిగిందన్నారు. జివిస్టీ 2. ఓ ద్వారా ప్రతి కుటుంబానికి కూడా నెలసరి రూ. 15.000 ఆదా కానుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, అలాగే ఫైనాన్స్ మినిస్టర్ నిర్మల సీతారామన్



తీసుకున్న నిర్ణయాన్ని ఈ రోజు భారతదేశంలో ఉన్న ప్రజానీకం అందరు కూడా హర్షిస్తా ఉన్నారని అన్నారు. ప్రధానమంత్రి సరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యొక్క నాయకత్వంలో ఈ రాష్ట్రం ప్రగతి పథంలో నడుస్తుందన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ జివిస్టీలో తీసుకువచ్చిన నూతన సంస్కరణల వల్ల సుమారు రూ.8,000 కోట్లు రాష్ట్ర ప్రజలకు ఆదా అవుతుందని చెప్పారు. పేదలు, మధ్యతరగతి ప్రజల జీవితాలను మార్చటమే లక్ష్యంగా జీఎస్టీ సంస్కరణలు తెచ్చారన్నారు. 2047 నాటికల్లా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకున్న లక్ష్యాల సాధనకు జీఎస్టీ సంస్కరణలు, సూపర్ సిక్స్, పీ4 కార్యక్రమాలు శక్తివంతంగా పని చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# గడువులోగా వినతులు పరిష్కరించాలి

### వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్

**విశాఖపట్నం, జయజయహే**

వి ఎం ఆర్ డి ఎ ప్రజా దర్బార్ కి వచ్చిన వినతులను నిశితంగా పరిశీలించి నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆదేశించారు. సోమవారం ఉదయం వి ఎం ఆర్ డి ఎ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వారితో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆయా వినతులకు సంబంధిత అధికారులకు అందజేశారు. ప్రజా దర్బార్ కి మొత్తం 9 వినతులు వచ్చాయి. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె రమేశ్ , కార్యదర్శి మురళీ కృష్ణ , ఇతర విభాగ అధికారులు పాల్గొన్నారు.



# ఆ ఆరోపణల్లో వాస్తవం లేదు

**-రిటైర్డ్ ఉద్యోగుల పేరుతో వెలువడిన ప్రకటన సత్య దూరం**

**-30 ఏళ్ల కిందటే బెనెవలెంట్ ఫండ్ ఏర్పాటు**

**- నిబంధనలు మేరకే సంఘం తరపున చెల్లింపులు చేస్తున్నాం**

**-ఉక్కు అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి కే వి డి ప్రసాద్**

**విశాఖపట్నం, జయజయహే**



ఉక్కు అధికారుల సంఘం వెనువలెంట్ నిధులు దుర్వినియోగం అయినట్లు,స్వచ్ఛంధ పదివీ విరమణ చేసిన కొంతమంది వ్యక్తులు పనికట్టుకొని చేసిన ప్రచారంలో వాస్తవం లేదని ఉక్కు అధికారులు సంఘం స్పష్టం చేసింది.ఈ మేరకు సంఘం ప్రధాన కార్యదర్శి కె వి డి ప్రసాద్, సంఘ కార్యనిర్వాహక సభ్యులు బెనెవలెంట్ నిధులు దుర్వినియోగం అయినట్లు జరుగుతున్న ప్రచారాన్ని వారు తీవ్రంగా ఖండించారు.'జయ జయహే' దినపత్రికలో ఇటీవల ప్రచురితమైన "బెనెవలెంట్ స్కీం నిధుల దుర్వినియోగం పై రిటైర్డ్ ఉద్యోగుల ఆగ్రహం" శీర్షిక గల వార్తకు సంబంధించి కొంతమంది పని కట్టుకుని చేసిన ప్రచారంలో వాస్తవం లేదని తేల్చి చెప్పారు.ఉక్కు అధికారుల సంఘం బెనెవలెంట్ నిధులు సుమారు 30 సంవత్సరాల క్రితం అప్పటి ఉక్కు అధికారుల సంఘం ప్రతినిధులు ఏర్పాటు చేసిన సంక్షేమ నిధి.ఈ నిధి ద్వారా చనిపోయిన సభ్యుల కుటుంబాలకు, దీర్ఘకాలిక అనారోగ్యంతో సెలవులో ఉన్న వారికి, అలాగే పదవీ విరమణ పొందిన వారికి బైలాలలో పేర్కొన్న విధంగా ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు.సర్వీస్ పూర్తిచేసి 60 సంవత్సరాల వయసులో పదవీ విరమణ పొందిన వారికి రూ.20,000, శాలువా, మెమెంటో ఇవ్వడం జరుగుతుందని, అయితే స్వచ్ఛంద పదవీ విరమణ (వి ఆర్ ఎస్) తీసుకున్న వారి విషయంలో బైలాలలో ప్రత్యేకంగా ప్రస్తావన లేకపోవడంతో చెల్లింపు నిలిపివేశామని తెలిపారు. ప్రస్తుత సభ్యత్వ రుసుము తగ్గిపోవడం, నెలవారీ ఆదాయం సుమారు రూ.4.5 లక్షలు ఉండగా చెల్లించాల్సిన బాధ్యతలు రూ.9 లక్షలకు పైగా ఉండడం వల్ల ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని చెప్పారు. మార్చిలో స్వచ్ఛందంగా విరమణ చేసిన 470 మంది అధికారులకు శాలువాలు, మెమెంటోలు ఇవ్వడమే కాకుండా, నిధుల పరిస్థితి గురించి స్పష్టంగా తెలియజేయబడిందని, అందరూ అంగీకారాన్ని తెలిపారని తెలిపారు.ఇక బెనెవలెంట్ నిధుల లావాదేవీలు అన్నీ బ్యాంక్ ద్వారా మాత్రమే జరుగుతాయని, ఒక్క రూపాయి కూడా ఇతర ప్రయోజనాలకు వాడలేదని స్పష్టం చేశారు. సంఘంలోని ప్రస్తుత అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కూడా స్వచ్ఛంద పదవీ విరమణ చేసుకున్నప్పటికీ వారికి కూడా రూ. 20,000 ఇవ్వలేదని తెలిపారు. కొంతమంది అవగాహన లేమితో చేసిన ఆరోపణలు నిరాధారమని, కొత్త కార్యవర్గ ఎన్నికలు పూర్తయ్యాక యాన్యువల్ జనరల్ బాడీ మీటింగ్లో లెక్కలు ఆడిట్ చేసి సమర్పిస్తామని కే.వి.డి. ప్రసాద్ తెలిపారు. సభ్యులందరూ సహకరించాలని ఆయన కోరారు.



# స్థానిక ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ పోటికి సిద్ధం

**రాజమహేంద్రవరం, జయజయహే**

ఆమ్ఆద్మీపార్టీ (ఆప్) రాష్ట్ర ఉపాధ్యక్షులు తోకల వరదరాజ సాంచి, రాష్ట్ర అధికార ప్రతినిధి కాళ్ళూరి కృష్ణమోహన్ & బృందం రాజానగరం నియోజవర్గం లోని కోరుకొండ మండలంలో పలు గ్రామాలను సందర్శించి అక్కడ యువతతో మరియు పలు గ్రామాలలోని పెద్దలను కలుసుకొని మాట్లాడినారు. ఈ సందర్భంగా ఆప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోకల వరదరాజ సాంచి విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వాల తీరు ఒకే విధంగా ఉందని, కనుక యువత ఒక్కరే మార్పుకు నాంది పలకగలరని ఆశాభావం వ్యక్తం చేశారు . స్థానిక ఎన్నికల్లో యువతకు ప్రోత్సాహం ఇస్తామని, అన్ని స్థానాల్లోనూ పోటీ చేస్తామని తెలిపారు.ఆప్ రాష్ట్ర అధికార ప్రతినిధి కాళ్ళూరి కృష్ణమోహన్ మాట్లాడుతూ నిజాయితీపరులైన యువత ఎన్నికల్లో పోటీకి ముందుకు వస్తే వారిని పార్టీ ప్రోత్సహించి బలపరుస్తామని వారిని చట్ట సభలోకి పంపే బాధ్యత తీసుకుంటామని తెలియజేశారు. జిల్లా కన్వీనర్లగడ్డ శ్రీనివాస్ మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో ఆమ్ ఆద్మీ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలియజేశారు . రాజానగరం నియోజకవర్గ కన్వీనర్ నాగులపాటి బాలాజీ నియోజకవర్గంలో సమస్యలపై ఒక నివేదికను రూపొందించామని దానిని అక్టోబర్ 7న ఆమ్ఆద్మీపార్టీ రాష్ట్ర కన్వీనర్ శీర రమేష్ కుమార్, ఉపాధ్యక్షులు కాళ్ళూరి సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా విజయవాడ రాజ్ భవన్ గవర్నర్ కు అందజేయబడుతుందని తెలియజేశారు. జిల్లా కార్యదర్శి నాగులపాటి సుబ్రహ్మణ్యం, స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సంతోష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మూడునాళ్లకే మూలకు చేరిన తాగునీటి పథకం

**నీటి పథకాన్ని మరమ్మత్తులు చేపట్టాలని గ్రామస్తులు ఆందోళన**

**ముంచంగిపుట్టు, జయ జయహే**

మండలంలో గల మారుమూల బూసిపుట్టు పంచాయితీ కేంద్రంలో నిర్మించిన రక్షిత మంచినీటి పథకంకు చెందిన ట్యాంక్ ప్రారంభించక ముందే పాడైయింది. ట్యాంక్ కు రంధ్రం ఏర్పడి మంచి నీరు అంత బయటకు వృథాగా పోతుంది.దీంతో సోమవారం బూసిపుట్టు గ్రామ గిరిజనులు ప్రారంభించక ముందే పాడైన ఆర్వో ప్లాంట్ వద్ద ఆందోళనకు దిగారు. పాడైన ట్యాంక్కు మరమ్మత్తులు చేయాలని, నీటి పథకం ప్రారంభించాలని, నీటి కష్టాలు తీర్చాలని పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్లు కంచం మిన్నారావు, వంతాల బొంజుబాబు, గ్రామస్తులు జలంధర్, సాధురాంలు మాట్లాడుతూ బూసిపుట్టులో రూ. 10 లక్షలతో నిర్మించిన ఆర్వో ప్లాంట్ గత మూడు సంవత్సరాలుగా ప్రారంభించకుండా, నిరుపయోగంగా ఉంచారని, నీటి సరఫరా కోసం నిర్మించిన ట్యాంక్ నాణ్యత లోపంతో రంధ్రం ఏర్పాడిందని, అనేక సార్లు ఆర్వో ప్లాంట్ను వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను కోరినా పట్టించుకోలేదని, నీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తక్షణమే నీటి కష్టాలు తీర్చాలని, లేని పక్షనా మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.



# ఎంజేపీ స్కూళ్ల అభివృద్ధికి సహకరించండి

**కేంద్రమంత్రి రాందాస్ అథవాలేతో మంత్రి సవిత**

**విజయవాడ, జయజయహే:**

రాష్ట్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలల(ఎంజేపీ స్కూళ్లు) అభివృద్ధికి సహకరించాలని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత శాఖ సహాయమంత్రి డాక్టర్ రాందాస్ అథవాలేను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత కోరారు. రాష్ట్రంలో డి.ఎన్.టి. కులాల లబ్ధిదారులు వివిధ స్వయం ఉపాధి పథకాల కోసం దరఖాస్తులు చేసుకున్నారని, వాటికి కూడా పరిష్కారం చూపాలని కోరారు. విజయవాడలోని ఓ హోటల్లో కేంద్రమంత్రి డాక్టర్ రాందాస్ అథవాలేను మంత్రి సవిత సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీలకు సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ఎంజేపీ స్కూళ్ల అభివృద్ధికి రూ.66 కోట్లు మంజూరు చేయాలని కోరారు. స్వయం ఉపాధి కోసం డి.ఎన్.టి కులాల లబ్ధిదారులు 3,700లకు పైగా దరఖాస్తులు చేసుకున్నారని, వాటికి కూడా పరిష్కారం చూపాలని కోరారు. ఈ రెండింటితో పాటు పలు వినతులను కేంద్రమంత్రికి అందజేశారు. మంత్రి సవిత వినతులపై కేంద్రమంత్రి రాందాస్ అథవాలే సానుకూలంగా స్పందించారు. సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మంత్రి సవిత వెంట రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్ సత్యనారాయణ, ఇతర బీసీ సంక్షేమ శాఖ అధికారులు ఉన్నారు.

# అరకు లోయలో సిఐటియు 2వ మహాసభ





### అధిక సంఖ్యలో తరలివచ్చిన అంగన్వాడి కార్యకర్తలు

**అరకులోయ, జయజయహే**

మండల కేంద్రంలో సోమవారం సిఐటియు ఆధ్వర్యంలోజిల్లా రెండో మహాసభ నిర్వహించి అరకువేలి జిసిసి పెట్రోల్ బంకు వద్ద నుండి సిఐటియు నాయకులు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు, అనంతరం గిరిజన మ్యూజియం షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో బహిరంగ సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింహ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణకై సిఐటియు పోరాడుతుందని అలాగే కార్మికుల పనిచేసే చోట ఉద్యోగ భద్రత ,కనీస వేతనం, సౌకర్యాలు కల్పనకు నిరంతరం కృషి చేస్తుందని ఆయన అన్నారు. అధిక ధరలు, నిరుద్యోగం, పని గంటల పెంపు, సామాజిక పద్ధతి లేకపోవడం మంచి సమస్యలతో కార్మికులు సతమతమవుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో. వివిధ మండలాల అంగన్వాడి కార్యకర్తలు. గిరిజన సంఘం సభ్యులు సిఐటి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు అండగా కూటమి ప్రభుత్వం





### ఎమ్మెల్యే వంశీకృష్ణ

**విశాఖపట్నం, జయజయహే**

విశాఖ దక్షిణ నియోజకవర్గం సంబంధించిన 2358 మంది ఆటో రిక్షా, మాక్సీ క్యాబ్, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు మొత్తం రూ. 3 కోట్ల 53 లక్షల 70 వేల విలువైన మెగా చెక్కును ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ప్రారంభించిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం కూటమి ప్రభుత్వ పనితీరుకు ప్రతీక. ఈ పథకం ద్వారా ప్రతి ఆటో డ్రైవర్ జీవితంలో కొత్త వెలుగును నింపిందని అన్నారు.గత ప్రభుత్వ పాలనలో గోతులమయమైన రోడ్లపై ఆటో డ్రైవర్లు పడిన కష్టాలు అందరికీ తెలుసని అన్నారు. సూపర్ సిక్స్ పథకం అమలులో భాగంగా ఉచిత బస్సు పథకం ద్వారా మహిళలు లబ్ధి పొందుతున్నారని, ఈ పథకం వలన ఆటో కార్మికులు నష్టపోకూడదనే సదుద్దేశంతో ఈ పథకం అమలు చేస్తుందని తెలిపారు. ఆటో కార్మికులు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఒక్కరికి అండగా ఉంటామని తమ వంతు సహాయ సహకారాలు తెలిపారు. అనంతరం ఆటో సోదరులకు ఆటో షర్టులను ప్రతి ఒక్కరికి అందజేశారు. కార్యక్రమంలో జనసేన ఫ్లోర్ కార్పొరేటర్ వసంతలక్ష్మి జీకే, కార్పొరేటర్ కందుల నాగరాజు , శివప్రసాద్ రెడ్డి , స్టేట్ డైరెక్టర్లు రూప, లక్ష్మి , కూటమి నేతలు గాయత్రి , యజ్ఞశ్రీ , మధు, త్రినాథ్ ,సింహాచలం , మహేష్ , అర్జున్ , గణేష్ , రవి , నరేష్ , శ్రావన్ , శ్రీనివాస్, రాజు , సూర్యనారాయణ , వాసు ,చక్రవర్తి , నాయుడు , తాతారావు , జాన్ కమిషనర్ మల్లయ్య నాయుడు , ఏపీ డి పద్మ , ఆర్టీవో దుర్గాప్రసాద్ , శ్రీనివాస్ పాల్గొన్నారు.





## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు

**ముంచంగిపుట్టు, జయ జయహే**

విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని, చదువులో వెనకబడి ఉన్న విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీరావు అన్నారు. మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల-1లో ఉపాధ్యాయులుకు సోమవారం టీచింగ్ ఎట్ రీడింగ్ లెవల్ కార్యక్రమ శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయి. ఈ శిక్షణ తరగతులను జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీరావు పరిశీలించి, శిక్షణ తరగుతుల ముఖ్య ఉద్దేశంపై ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ టరల్ కార్యక్రమం ద్వారా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు తరగతి గదిలో అమలు చేసి, పిల్లల్లో ఆశించిన విద్యాప్రమాణాలను రాబట్టాలన్నారు. ఈ ఏడాది పది ఫలితాలు కేవలం 47 శాతం మాత్రమే వచ్చాయని,వచ్చే ఏడాది మార్చిలో జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలో మెరుగైన ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఆయన అన్నారు. ఉన్నత ఫలితాల కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేయడం జరిగిందని, పది పరీక్షలు కట్టుదిట్టమైన భద్రత నడుమ జరుగుతాయని. వారాంతపు సమీక్షలు ఉంటాయని అన్నారు. పలు సర్వేలల్లో విద్యార్థులకు కనీస సామర్థ్యం లేనట్లుగా తేలడంతో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ప్రత్యేక చొరవతో ఈ ఏడాదిలో రెండో దఫా టరల్ శిక్షణ తరగుతులు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ శిక్షణ పొందిన ఉపాధ్యాయులు బాగా వెనకబడిన విద్యార్థులల్లో అభ్యసన చతుర్విద ప్రక్రియ, విద్యా సామర్థ్యాలను మెరుగు పరిచేలా అవసరమైన తర్ఫీదు ఇవ్వాలన్నారు. శిక్షణ తరగతులకు 11 మంది ఉపాధ్యాయులు హాజరు కాకపోవడంతో వీరికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎంఈవో క్రిష్ణమూర్తికి డీఈవో బ్రహ్మాజీరావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో త్రినాధ్, రిసోర్స్ పర్సన్ హరిబాబు, క్లస్టర్ రిసోర్స్ మోనటరింగ్ టీచర్లు అనిల్,గౌరిశంకర్,సూర్యనారాయణ, సురేష్, ఈశ్వర్. భాస్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## రాజపుత్ర సమాజ్ సర్వే సభ్య సమావేశం

**అచ్చుతాపురం, జయజయహే**

రాజపుత్ర సమాజ్ అనకాపల్లి సర్వసభ్య సమావేశం 5/ఆదివారం సాయంత్రం అచ్యుతాపురం ఎస్ఎస్ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో రాజపుత్ర సమాజ్ అనకాపల్లి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షుడిగా దంతులూరు దిలీప్ కుమార్ కార్యదర్శిగా రాంబిల్లి కిషోర్ రాజు కోశాధికారిగా మంతెన లీలావతి ఉపాధ్యక్షులుగా చేకూరి శ్రీనివాసరాజు పెన్నమరాజు వాసు బి ఎస్ ఆర్ ఏ వర్మ పి నరసింహరాజు గార్లను మరియు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా ఎన్నుకున్న తర్వాత దిలీప్ కుమార్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా ఏర్పడినందున అనకాపల్లి జిల్లాలో ఉన్నటువంటి క్షత్రియులు అందరూ అనకాపల్లి రాజపుత్ర సమాజ్ అభ్యున్నతికి క్షత్రీయుల సంక్షేమము కోసం పాటుపడాలని అందుకు అందరూ కలిసి పనిచేద్దామని చెప్పడం జరిగింది. ఈ సమావేశానికి అనకాపల్లి జిల్లాలో ఉన్నటువంటి వివిధ ప్రాంతాల నుండి క్షత్రియ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై మహాజనసభను విజయవంతం చేయడం జరిగింది.

# మైనారిటీ మోర్చా బలోపేతం చెయ్యండి





### -బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ భాష పిలుపు

**విశాఖపట్నం జయజయహే**

బీజేపీ మైనారిటీ మోర్చా ని ఆంధ్రప్రదేశ్ లో బలోపేతం చేయాలని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా పిలుపునిచ్చారు, సోమవారం విశాఖపట్నం జిల్లా బీజేపీ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ,గోదావరి జోనల్ సమావేశం షేక్ నూర్ షరీఫ్ అధ్యక్షత జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ మైనారిటీ మోర్చా బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు,రాష్ట్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అత్యధిక ప్రధాన్యత ఇస్తున్నారు అని రాష్ట్రంలో మైనారిటీ అభివృద్ధి మైనారిటీ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎక్కువ గా నిధులు ఇచ్చి అర్హులైన మైనారిటీ లకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తానని అన్నారు,రాష్ట్రంలో క్రిస్టియన్, ముస్లింలు, జైనుల అత్యధిక శాతం బీజేపీ చేరడానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు,అనంతరం రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక అధ్వర్యం లో సయ్యద్ బాషా బీజేపీ కండువా కప్పి బిజెపి లోకి ఆహ్వానించారు రాష్ట్ర అధ్యక్షుడు బిషప్ గంపరాయి చలపతి తో పాటు పలువురు బీజేపీ లో చేరారు, ఈ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర మాజీ నాయకులు చింతాడ మోహన్ రావు,రవికుమార్ పెనుమాక, నూర్ బాషా దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ ఇబ్రహీం భాషా, స్థానిక నాయకులు సయ్యద్ బాషా, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ గని, రాస పాపిటి రాజు,సాదిక్ బాషా ,తదితరులు పాల్గొన్నారు.



### ఎస్ జి ఎఫ్ క్రీడలలో కైట్స్ విద్యా విహార స్కూల్

## విద్యార్థుల ప్రతిభ

**అచ్చుతాపురం, జయజయహే**

.ఎస్ జి ఎఫ్ క్రీడలలో కైట్స్ విద్యా విహార్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ , డి శరణ్య (9వ తరగతి) - జాతీయ స్థాయి సెపక్ తక్రా పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీ అక్టోబర్ 10 నుండి 14 వి వరకు రాంచీ లో జరగనుంది. వి సందీప్ (9వ తరగతి) - రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీ అక్టోబర్ 24న విజయవాడ లో జరుగుతుంది. కె. ఎస్ జి ఎఫ్ సాహితి (అండర్-14 విభాగం) - విశాఖపట్నంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ( ఎస్ జి ఎఫ్) స్కేటింగ్ పోటీల్లో స్టేట్ మీట్ కు ఎంపికయ్యారు. జిల్లా స్థాయిలో బ్రోన్జ్ మెడల్ కూడా గెలుచుకున్నారు. క్రీడలలో ప్రతిభ కనబరిచిన ఈ విద్యార్థులను కైట్స్ విద్యా విహార్ పాఠశాల కరెస్పాండెంట్ రెడ్డి గణేష్ అభినందించారు.ఈ సందర్భంగా టీచర్లు మరియు విద్యార్థులు కూడా వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.



## మా సమస్యలు వినండి సారూ!!

### లివిటి వలస గిరిజనుల వేడుకోలు

**అనంతగిరి, జయజయహే**

అల్లూరి జిల్లా,అనంతగిరి మండలం,ఎన్.ఆర్.పురం పంచాయతీ పరిధిలో గల లివిటి వలస గ్రామంలో అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నమని గిరిజనులు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వాలు ఎన్ని మారినా మా గ్రామాలకు రోడ్డు మంచినీటి సదుపాయం కల్పించట్లేదని వాపోయారు.గ్రామ పరిసరాలలో తాగడానికి నీరు దొరకడం లేదని ఈ వర్షాకాలంలో వర్షపు నీళ్లు త్రాగి అనేకమంది ప్రజలు అనారోగ్యం పాలవుతు న్నారన్నారు. అలాగే పిల్లలు స్కూల్ కి వెళ్ళాలన్న రోడ్డు లేక రాళ్లరోడ్డులో నడవలేకపోతున్నారని తెలిపారు.మా బాధలు, సమస్యలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరారు.



## ఎకో టూరిజం ప్రతిపాదనను అభ్యంతరం తెలుపుతూ.....

### అటవీ అధికారులకు వినతి పత్రం అందజేత

**అరకులోయ, జయజయహే**

అరకువేలి మండలం మాడగడ గ్రామస్తులు అటవీ అధికారుల కార్యాలయానికి ముట్టడిస్తూ మాడగడ వ్యూ పాయింట్ పూర్తిగా కొండపోరంబోకు భూమిగా ఆ భూమి మా గ్రామ రైతులకు చెందిన భూమిగా పట్టా పుస్తకం తో సహా మా దగ్గర రుజువు ఉందని. ఎకో టూరిజం ద్వారా కమిటీ ఏర్పాటు చేస్తే కొందరికి లబ్ధి పొందే అవకాశాలు ఉన్నాయని. మరి చాలామంది లబ్ధిదారులకు లబ్ధి పొందే అవకాశాలు రావాలని స్వయం ఉపాధి కోల్పోతారని ఎకో టూరిజం ప్రతిపాదనను 5వ షెడ్యూల్ భూ భాగంలో ఉన్న మా ప్రాంతంలో 1/70 చట్టంలో ఉన్న గిరిజన ప్రాంతంలో పెసా గ్రామసభ పంచాయితీ పాలకవర్గ సభ్యులు చర్చించి. ఎకో టూరిజం విధి విధానాల గూర్చి క్షుణంగా పరిశీలించి గ్రామ ప్రజలు ఎకో టూరిజం ప్రాజెక్ట్ కు నువ్యతిరేకి స్తూ ఉపసంహరించుకోవాలని తీర్మానం చేశారు. గ్రామపంచాయతీ ద్వారా స్వయం ఉపాధి పొందుతున్న కుటుంబాలు ఇప్పటివరకు నిర్వహిస్తున్నామని మునుపట్టి లాగే మాకు స్వయం ఉపాధి కల్పించాలని అటవీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి మాడగడ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 38 ప్రాథమిక నర్సరీ కేంద్రాలు గుర్తింపు






### -2026-27 నాటికి పదివేల ఎకరాలలో కొత్త కాఫీ తోటలు లక్ష్యం

### -కాఫీ బోర్డ్ లైజన్ వర్కర్లకు నా అభినందనలు

### -ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీ పూజ

**పాడేరు జయజయహే**

బెర్రీ బోర్ చీడపురుగు నిర్మూలనకు రేయి పగలు కష్టపడి పనిచేసినందుకు కాఫీ బోర్డ్ లైజెన్ వర్కర్లకు నా అభినందనలు తెలియజేస్తున్నానని పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమని శ్రీ పూజ పేర్కొన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరం నందు కాఫీ బోర్డ్ లైజన్ వర్కర్లతో పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 11 మండలాల నుంచి 150 కాఫీ బోర్డు లైజెన్ వర్కర్లు, 17 ఫీల్డ్ కన్సల్టెన్సీ, 6 హార్టికల్చర్ కన్సల్టెంట్, 4 అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ లక్ష ఎకరాల్లో కాఫీ తోటను మరియు 75 వేల ఎకరాల పాత తోటల పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. కాఫీ బోర్డు నుంచి కాఫీ విత్తనం సేకరణ, టెండర్స్ ద్వారా పాలిథిన్ సంచులు ఏర్పాట్లు చేస్తున్నామని తెలియజేశారు. 38 ప్రైమరీ నర్సరీ కేంద్రాలు గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. 2026-27 నాటికి పదివేల ఎకరాల్లో కొత్త కాఫీ తోట లక్ష్యంగా మరియు 15 వేల ఎకరాలలో పాత కాఫీ తోటలో పునరుద్ధరణ కోసం తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులు ఆదేశించారు. లబ్ధిదారులను తొందరగా గుర్తించి నర్సరీలో తయారు చేసిన కాఫీ మొక్కలను పంపిణీ చర్యలు తీసుకోవాలని సూచించారు. చీడపురుగు నిర్మూలానికి ఎలాగైతే కష్టపడి పగలు రేయి పని చేశారు అదేవిధంగా కొత్త ప్రాజెక్ట్ లక్ష్యాన్ని సాధించడంలో సాధించడంలోనే సాధించడంలో కృషి చెయ్యాలని ఆదేశించారు. నవంబర్ ఫస్ట్ నుండి చేతికి వచ్చే కాఫీ పంట రైతుల నుండి చింతపల్లి మ్యాక్స్ సొసైటీ ద్వారా కాఫీ పండ్ల సేకరించుటకు లైసెన్ వర్కర్స్ యొక్క సహాయ సహకారాలు అందించవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి పి టి జి ఎం వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ డైరెక్టర్ కాఫీ బోర్డ్ ఎల్ బొంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించిన జనసేన రాజు

**చోడవరం, జయజయహే**



చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు సోమవారం రోలుగుంట మండలం వెలంకాయలపాలెం ,లో గల అంగన్వాడి కేంద్రాన్ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం ఎలా నడుస్తుందో పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. స్థానిక జనసేన పార్టీ నాయకులు బెజవాడ వాసు ప్రత్యేకంగా తయారు చేయించిన ఐడి కార్డులను ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అందజేశారు. రాజు విద్యార్థులతో మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే బాగా చదువుకుని బంగారు భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని గురువులు తల్లిదండ్రులు కంటే గొప్ప వారిని వారి మార్గంలో ప్రయాణించి భవిష్యత్తులో మంచి పౌరులుగా తయారు కావాలని అన్నారు. ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఇరువురు ఉపాధ్యాయులు పాఠశాల సమయం తర్వాత కూడా పిల్లలకు నవోదయ ఎంటర్ సంబంధించి కోచింగ్ ఎక్కువ గంటలు పని చేయడం చాలా సంతోషంగా అనిపించిందని అలాగే బొల్లప్రగడ చంద్రశేఖర్ ఆర్ ఇ సి వరంగల్ లో బిటెక్ చదువుకుని ఉన్నత ఉద్యోగిగా పనిచేస్తూ కూడా ఉపాధ్యాయ వృత్తిలోనే తనకు సంతృప్తి కలుగుతుందని భావించి అయన ఉపాధ్యాయ వృత్తిలోకి మారి ఇక్కడ పనిచేస్తూ చక్కని విద్యను పిల్లలకి అందించడం అత్యంత సంతోషం అని రాజు అన్నారు. ఈ సందర్భంగా వారికి ఐడి కార్డులతో పాటు నోట్ పుస్తకాలు పెన్నులు పెన్సిళ్లు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బెజవాడ వాసు , పంచాడ హరి, సీతా గిరి, మణికంఠ, సత్తి బాబు, ప్రసాద్ ,రాజశేఖర్ , శివాజీ , సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో విస్తృతంగా పంట నమోదు కార్యక్రమం



**దేవరాపల్లి, జయజయహే**

మండలంలోని మారేపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఎల్ వై కాంతమ్మ క్షేత్ర స్థాయిలో పంట నమోదు ప్రక్రియ ఏ విధముగా జరుగుతుందని సోమవారం పరిశీలించారు. స్థానిక గ్రామ వ్యవసాయ సహాయకురాలు రామాంజలిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుకు ఎన్ని సర్వే నెంబర్లు ఉన్న అన్ని సర్వే నెంబర్లని ఆన్లైన్ లో ఏ పంట వేశారు అన్నది చూసి పంట నమోదు చేయాలని సూచించారు. రైతుకు పంట నమోదు వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పంట నమోదుకు ఈనెల 25 తో ముగుస్తుందన్నారు. ఇప్పటి వరకు 5000 ఎకరాలు పంట నమోదు జరిగింది. గత సంవత్సరం ప్రకారం 11,800 మంది రైతులుకు పంట నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం 12, 700 రైతులు ఉంటారని, వారందరూ పంట నమోదు చేసుకోవాలని కోరారు.

# రోలుగుంట హై స్కూల్లో జిఎస్టి 2.0 కార్యక్రమం

**రోలుగుంట, జయజయహే**




రోలుగుంట జడ్పీ హైస్కూల్లో సోమవారం జిఎస్టి 2.0 కార్యక్రమం లో భాగంగా మండల స్థాయి వ్యాసరచన చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.రోలుగుంట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీల నుండి పాఠశాల స్థాయిలో విజేతలైన విద్యార్థులు మండల స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. రోలుగుంటలో జరిగిన ఈ పోటీలలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు.విజేతలకు బహుమతులను జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు టి.వి. శేషగిరిరావు ఎంఈఓ వన్ జాన్ ప్రసాద్ , ఎంఈఓ టూ జగ్గారావు చేతుల మీదుగా ప్రధానం చేశారు. మండల స్థాయి పోటీలలో విజేతలుగా ఎల్. కావ్య అమృత, చిత్రలేఖన విభాగంలో నూ ప్రథమ స్థానం, దుర్గాప్రసాద్, వ్యాసరచన విభాగం ప్రథమ స్థానం పొందారన్నారు. ఈ విజేతలు మంగళవారం కసింకోటలోని డిపిఎం హై స్కూల్ లో జరగబోయే జిల్లా స్థాయి పోటీలకు హాజరుకానున్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎన్ఓసీలు ఇవ్వాలంటూ స్టేట్ బ్యాంకు వద్ద డ్వాక్రా మహిళల ఆందోళన

**చోడవరం, జయజయహే**

తమకు వేరే బ్యాంకు ద్వారా రుణ సౌకర్యం కలిగే విధంగా కోరుతూ సోమవారం చోడవరం మండలం గోవాడ స్టేట్ బ్యాంకు వద్ద డ్వాక్రా మహిళలు ఆందోళన చేపట్టి సుమారు మూడు గంటల పాటు పనులకు ఆటంకం కలిగించారు. ఎట్టకేలకు పోలీసుల చొరవతో బ్యాంకు పనులు యథావిధిగా కొనసాగాయి. పాము రుణాలు తీసుకోకపోయినా తాము తీసుకున్నట్టుగా కోరుకుంటూ ఏ బ్యాంకు నుంచి కూడా రుణ సౌకర్యం కలగకుండా చేశారని మండిపడ్డారు. బ్యాంకు వారే రుణాలు స్వాహా చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. సింహాద్రిపురం శివారు సబవరపు వారి కల్లాలు కి చెందిన రామా,సిద్ధి వినాయక డ్వాక్రాల చెందిన మహిళతోపాటు మరికొన్ని సంఘాల వారు కూడా ఈ ఆందోళనలో పాల్గొన్నారు. స్టేట్ బ్యాంకులో తాము రుణం తీసుకోకపోయినా తీసుకున్నట్టుగా పేర్కొనడ%శీ%తో మిగిలిన బ్యాంకులవారు రుణాలు ఇవ్వడం లేదని వాపోయారు.గత ఏడాది ఫిబ్రవరి నుంచి ఈ సమస్య నెలకొందని కనీసం ఎన్ఓసి ఇప్పించమన్న ఇప్పించడం లేదని మండిపడ్డారు. దీంతో సిఐ అప్పలరాజు ఎస్ఐ జోగారావు తదితరులు సంఘటన స్థలం చేరుకొని మహిళలకు నచ్చచెప్పి ఆందోళన విరమింప చేశారు. నెల రోజుల్లో ఎన్వోసీలు ఇచ్చే విధంగా తాము చర్యలు తీసుకుంటామని చెప్పడంతో మహిళలు ఆందోళన విరమించారు. గోవాడ పెద్దలు కూడా ఈ విషయంలో కలగజేసుకొని మహిళలకు నచ్చ చెప్పారు.



# గిరిజన గ్రామాల్లో రీ సర్వే కార్యక్రమం

**మాడుగుల, జయజయహే**

మాడుగుల మండలంలో మరో మూడు గిరిజన గ్రామాల్లో రీ సర్వే కార్యక్రమం ప్రారంభమైంది. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో రీసర్వే పూర్తికాగా వాటి రికార్డు పనులు చేపడుతున్నారు. తాజాగా మండలంలోని ఆవురువాడ పంచాయతీలో మేడ వీడు పిట్టగడ్డ తిరువాడ గ్రామాల్లో సోమవారం రి సర్వే ప్రారంభమైనట్టు తహసీల్దార్ కే రమాదేవి తెలిపారు. ఇప్పటికే కేజ పురం లో 1600 ఎకరాలు, కామకూటంలో 400 ఎకరాల్లో రి సర్వే పూర్తయిందని వాటి రికార్డు పనులు జరుగుతున్నాయని చెప్పారు. తాజాగా జరుగుతున్న రీ సర్వేలో మేడవీడిలో 64.47 ఎకరాలు, పిట్ట గడ్డలో 217.67 ఎకరాలు, తిరువాడలో 674 ఎకరాలలో సర్వే జరుగుతుందన్న చెప్పారు. అయితే సర్వే జరిగినప్పుడు ఆయా గ్రామంలో రైతులు సర్వే సిబ్బందికి సహకరించాలని ఆమె కోరారు.

# అంబేడ్కర్ విగ్రహాన్ని కాల్చిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

### విగ్రహాలు కాల్చివేసి ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నా వారిని వదిలి పెట్టొద్దని డిమాండ్

**దేవరాపల్లి, జయజయహే**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కాల్చిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దేవరాపల్లి అంబేద్కర్ యూత్ సంఘం, మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు కాటపల్లి అప్పారావు స్థానిక విలేకరులతో సోమవారం మాట్లాడారు. జీడీ నెల్లూరు నియోజకవర్గం, వెదరుకుప్పం మండలం, దేవళం పేటలో గుర్తు తెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహంను కాల్చడం అమానుషమైన చర్యగా పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే అంబేద్కర్ విగ్రహాన్ని పునః ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. దీనికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మళ్లీ ఇటువంటి దుస్స సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



For a pure tomorrow... జయహో

# సమస్యలకు పరిష్కారం చూపని పిజిఆర్ఎస్ వేదిక

### ప్రజాస్వామ్య పరిరక్షణ జిల్లా అధ్యక్షులు కె.వి. రమణ

దేవరాపల్లి, జయజయహే



పిజిఅర్ఎస్ దరఖాస్తులకు సరైన పరిష్కారం చూపకుండానే ఆ దరఖాస్తులను ముగిస్తున్నారని దీని వల్ల ప్రజలకు ఉపయోగమేమిటని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు కె.వి రమణ అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులతో కృష్ణ నాయుడుపేట బ్రిడ్జిని పరిశీలించిన అనంతరం రమణ విలేకరులతో మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాలు దృశ్య గత సోమవారం పీ.జీ.ఆర్.ఎస్.లో ఐక్యవేదిక ఆధ్వర్యంలో గంగవంశం సంతోష్ పేరున కృష్ణా రాయుడుపేట కాలువ పై ఉన్న బ్రిడ్జి డామేజ్ అయ్యి, ఆర్టీసీ బస్సులు అక్కడే ఆగిపోతున్నాయన్నారు. దేవరాపల్లి నుండి వైజాగ్ వయా కొత్తవలస మీదుగా వెళ్లే ప్రయాణికులు, రోజువారి పనులుపై విశాఖపట్టణం వెళ్లేవారు అవస్థలు పడుతున్నారన్నారు. బస్సులు కాలువ వద్ద ఆగిపోవడం వలన అక్కడి నుండి ఆనందపురం వయా కొత్తవలస మీదుగా వైజాగ్ వెళ్లేవారు ఆనందపురం నుండి బ్రిడ్జి వరకు ఆటో ఖర్చులు ఒక్కొక్కరికి 60 రూపాయలు అవుతున్నాయని ఈ ఖర్చులు విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు పెను భారంగా ఉన్నాయన్నారు. దీని వలన విద్యార్థులు, రోజువారి ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఈ బ్రిడ్జి మీదుగా ఆర్టీసీ బస్సులు రాకపోకలు ఆగి సుమారు మూడు నెలలు గడుస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని విమర్శించారు. ఈ విషయాన్ని పి. జి .ఆర్ .ఎస్ ఫిర్యాదు చేయగా, దీనికి సమాధానంగా కోటపాడు ఆర్ అండ్ బి ఏ. ఈ ఇది గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కి సంబంధించినదని దీనికి టెండర్ కూడా పిలిచారని చెప్పారన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోతే ఎవరు టెండర్లు వేస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వమే ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టి, ప్రజలు ఇబ్బందిని తొలగించాలని, లేనిచో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కాలువ వద్ద దీక్షలు చేస్తామని కె.వి.రమణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరదపరెడ్డి లలితా నాయుడు ,కోరుపోలు శ్రీను, గంగవంశం సంతోషం, చక్కాకుల రమణ, ప్రయాణికులు పాల్గొన్నారు.



# కించుమండకు రోడ్డు సౌకర్యం కల్పించాలి

### పి జి ఆర్ ఎస్‌లో గిరిజనులు వినతి

దేవరాపల్లి, జయజయహే

మండలంలోని గరిసింగి పంచాయతీ శివారు కించుమండకు రోడ్డు సౌకర్యం కల్పించాలని పి జి ఆర్ ఎస్ లో గిరిజనులు వినతి పత్రం సమర్పించారు. గిరిజనులకు మద్దతుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న, మండల కార్యదర్శి బి.టి దోర మాట్లాడారు. తర తరాలుగా గిరిజనులు కించుమండ గ్రామంలో జీవి స్తున్నారని తెలిపారు. ప్రభుత్వ వీరిని గుర్తించి మంచి నీళ్ళు కరెంట్, ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. వీరికి రోడ్డు సౌకర్యం కల్పించాలని అనేక సార్లు అందోళన చేసి అధికారులు దృష్టికి తీసుకు వెళ్లిన ప్రభుత్వ పెడచేవిన పెడుతుందని తెలిపారు. చిన్న పిల్లలు పాఠశాలకు వెళ్ళడానికి సౌకర్యం లేక బందువులు ఇంటి దగ్గర చదివించుకోవలసిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. ముసలి వారు గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువగా పడటంతో అనా రోగ్యంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పది కుటుంబాలు ఉన్న ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాటల్లో అర్థం లేదన్నారు. ఇప్పటికైనా గిరిజనులు కష్టాలను అర్ధం చేసుకోని వెంటనే ప్రభుత్వ రోడ్డు సౌకర్యం కల్పించాలని వ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో చెరుకు రాజు, కంచర గంగరాజు, కంచరి శ్రీను, గంగరాజు, కాగల దేముడు, రాంకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో తాగునీటిని పరీక్షించి విధిగా క్లోరినేషన్ చేయాలి

### బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

పాడేరు, జయజయహే



బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, గ్రామాలలో క్రింది స్థాయి సిబ్బంది ప్రతి గృహమును సందర్శించి మరుగుదొడ్లు (ఐ హెచ్ హెచ్ ఎల్) సౌకర్యం ఉన్నాయో లేదో సమాచారాన్ని సేకరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీరింగ్ అధికారులు , మండల అభివృద్ధి అధికారులు, ఈ వో పి ఆర్ డీ లు క్షేత్ర స్థాయి లో పర్యటించి నిరంతరం ఈ కార్యక్రమమును పర్యవేక్షణ చేసి జిల్లాలో కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు ప్రతిపాదనలు తయారుచేసి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అందజేయాలన్నారు. స్వచ్ భారత్ మిషన్ ద్వారా మండల రిసోర్స్ కోఆర్డినేటర్లలకు శిక్షణ ఇప్పించి వారిని సద్వినియోగం చేసుకొని అధికారుల సమన్వయముతో జిల్లాను బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా తయారు చెయ్యాలని పిలుపునిచ్చారు. సొంత భవనములు కలిగి ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లో , ప్రముఖ పర్యాటక దర్శనీయ ప్రదేశాలలో, ప్రజలు అధికముగా తిరుగాడే బహిరంగ స్థలాలలో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లను నిర్మించడానికి వాటిలో మౌళిక వసతులను కల్పించడానికి ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో మిగిలిఉన్న మరుగుదొడ్లు , నీటి వసతి కల్పించి పనులను పూర్తి చేయడానికి పెండింగ్ లో ఉన్న బిల్లులను ఉన్నతాధికారులతో మాట్లాడి చెల్లింపులను చేపట్టాలన్నారు. ప్రతి గ్రామములో తాగునీటిని పరీక్షించి విధిగా క్లోరినేషన్ చేయాలని , ఫ్లోరిడ్ ,నైట్రేట్ , బాక్టీరియా లాంటి అవశేషాలు తాగునీటిలో కనబడకుండా నిరంతరం వాటర్ టెస్టింగ్ శాంపిల్ లను సేకరించి పరిక్షీంచాలన్నారు. కార్యక్రమములో ఆర్ డబ్ల్యు ఎస్ ఈఈ బివివి నాగేశ్వరరావు, డిఆర్డిఏ పిడి మురళి , జిల్లా వ్యవసాయ అధికారి నంద, ఏ పి ఈపిడిసియల్ ఎస్ఈ ప్రసాద్, పంచాయత్ రాజ్ ఈఈ కొండయ్య పడాల్ , మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న రైవాడ నీరు విడుదల

### కొత్త నీటితో కళకళలాడుతున్న జలాశయం

దేవరాపల్లి, జయజయహే

ఇటీవల కురుస్తున్న వర్షాలకు రైవాడ జలాశయంలోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. ప్రస్తుతం జలాశయంలోకి సుమారు 1000 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరడంతో జలాశయం రెగ్యులేటింగ్ గేటు ద్వారా 1000 క్యూసెక్కుల నీటిని శారదానదిలోకి విడుదల చేస్తున్నారు. జలాశయం గరిష్ట నీటిమట్టం 114 మీటర్లు కాగా ప్రస్తుతం 113.00 మీటర్లకు చేరుకుంది. నీటి నిల్వలతో జలాశయం నిండు కుండలా దర్శనమిస్తోంది. ఇన్ఫ్లో ఆధారంగా గేట్ల ద్వారా నీటి విడుదలను పెంచడం లేదా తగ్గించడం జరుగుతుందని, శారదానది పరీవాహక ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జలాశయం డీఈఈ జి.సత్యం నాయుడు తెలిపారు.

# తప్పుడు విధానాలే నష్టాలకు కారణం

### గుణపాఠం నేర్చుకుంటేనే విప్లవోద్యమం ముందుకు

### ప్రభుత్వంతో శాంతి చర్చల ప్రక్రియ అనివార్యం

### విప్లవోద్యమ నాయకత్వానికి నేను అనర్హుడిని

### సాయుధ పోరును వదిలి.. ప్రజల మధ్యకు వెళదాం

### శత్రువును తక్కువ అంచనా వేసి.. తప్పుడు ఎత్తుగడలు వేశాం

### మావోయిస్టు పార్టీకి 22 పేజీలతో సీసీ సభ్యుడు మల్లోజుల సుదీర్ఘ లేఖ





'నిన్నటి పొరపాట్లను విశ్లేషించుకోవడం ద్వారా నేడు, రేపు వాటిని నివారించడం ఎలాగో మనం నేర్చుకుంటాం. తప్పుల నుంచి గుణపాఠాలు తీసుకోవడం రోగం రాకుండా టీకా తీసుకోవడం వంటిది. విప్లవోద్యమాన్ని కూడా అదే తీరుగా నడిపించగలుగుతాం. ఇది నల్లేరు మీద బండిలా సాగే పని ఎంతమాత్రం కాదు. తీవ్రమైన అధ్యయనం, ఓపికతో, త్యాగాలతో కూడిన విప్లవాచరణ' అని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ పేర్కొన్నారు. ఈ మేరకు మావోయిస్టు పార్టీకి ఆయన 22 పేజీలతో కూడిన సుదీర్ఘ లేఖను సోమవారం విడుదల చేశారు. మావోయిస్టు పార్టీలో తీవ్రమైన అంతర్గత సంక్షోభం ఉన్నదని, ఆయుధ పోరాటాలను తాతాలికంగా విరమించాలని ఆ లేఖలో కోరారు. దశాబ్దాల తరబడి తప్పుడు విధానాలే తీవ్రమైన నష్టాలకు కారణమని, 'సైన్యం తప్ప రహస్య పార్టీ లేదు' అని ఆయన ఖరాకండిగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో తాతాలికంగా సాయుధ పోరాటాన్ని విరమించి, ప్రజల మధ్యకు బహిరంగంగా వెళ్లాలని ఆయన క్యాడర్‌ను కోరారు.

**విప్లవోద్యమానికి 3 ప్రధాన లోపాలు..**

పార్టీకి తీవ్ర నష్టాన్ని కలిగించిన మౌలికమైన తప్పిదాలను సరిదిద్దుకోవడానికి సైన్యంతో ఉంటే సాధ్యం కాదని వేణుగోపాల్ స్పష్టం చేశారు. 'విప్లవపార్టీ లేకుండా విప్లవమే లేదు' అనే లెనిన్ సూత్రాన్ని విస్మరించడం వల్ల, మావోయిస్టులకు సైన్యం తప్ప రహస్య పార్టీ లేని స్థితి ఏర్పడిందని విమర్శించారు. ప్రస్తుతమున్న ఏసీ, డీవీసీ వంటి పార్టీ కమిటీలన్నీ పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) వెంట, సైనిక దుస్తులలో సాయుధులుగా ఉండటం బహిరంగ రహస్యమేనని అన్నారు. వీటిని శత్రువుకు అబేధ్యమైన రహస్య పార్టీ నిర్మాణాలుగా పరిగణించలేమని, ఇదే బలహీనత శత్రువుకు పార్టీని నిర్మూలించేందుకు పూర్తి అవకాశాన్ని ఇచ్చిందని పేరొన్నారు.

**బేస్ ఏరియా నిర్మాణం తప్పుడు నిర్ణయం..**

2007లో జరిగిన పార్టీ కాంగ్రెస్‌లో దండకారణ్యం (డీకే), బీహార్-జార□ండ్‌లలో బేస్ ఏరియాలను నిర్మించే కేంద్ర కర్తవ్యాన్ని చేపట్టడం రెండో వ్యూహాత్మక తప్పిదమని వేణుగోపాల్ విమర్శించారు. పార్టీ బలాన్ని అతిగా అంచనా వేసి, శత్రువు బలాన్ని తకువ చేసి చూశామన్నారు. 2011 నుండే కిందిస్థాయి కామ్రేడ్స్ ఈ తప్పును సరిదిద్దుకోవాలని కోరినప్పటికీ, సీసీ పట్టించుకోలేదని అన్నారు. ఒక దశాబ్దం పాటు నష్టపోయామని తెలిపారు. ఇప్పటికైనా అమరుల రక్తతర్పణం నుండి గుణపాఠాలను తీసుకుందామని పేర్కొన్నారు.

**చట్టబద్ధ పోరాటాలను విస్మరించడం**

రహస్య, చట్టబద్ధ పోరాటాల మధ్య సమన్వయాన్ని కొనసాగించడంలో సెంట్రల్ కమిటీ పూర్తిగా విఫలమైందని ఇది మూడో తప్పిదమని వేణుగోపాల్ అభిప్రాయపడ్డారు. 2006 నూతన అటవీ చట్టం ప్రకారం ప్రభుత్వం ఇచ్చే భూమి పట్టాలను 'బేస్ ఏరియాలు నిర్మిస్తున్నామనే ధీమాతో' వ్యతిరేకించాం. దండకారణ్యంలోని రైతులకు మన జనతన సరార్‌లే పట్టాలిస్తాయని చెప్పాం, కానీ ఆ పట్టాలకు వ్యవస్థలో గుర్తింపు లేదనే ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను విస్మరించామని తెలిపారు. ప్రజలు తమ జీవితావసరాల కోసం అనివార్యమైన ఆధార్ కార్డులు తెచ్చుకోవడాన్ని కూడా పార్టీ వ్యతిరేకించడం, ప్రజలు దొంగచాటుగా ప్రభుత్వ అధికారుల వద్దకు వెళ్లి వాటిని పొందాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేరొన్నారు. 'ఇప్పుడు మనకు సానుకూల మార్పు కావాలి. ఉద్యమాన్ని కాపాడుకోవడం, క్యాడర్‌ను రక్షించుకోవడం కావాలి. అనవసర త్యాగాలకు అంతం పలుకుదాం. నూతన పద్ధతులలో పురోగమిద్దాం. అంతిమ విజయం ప్రజలదే' అంటూ మల్లోజుల తన లేఖను ముగించారు.

**నాయకత్వంపై విమర్శ, క్షమాపణలు..**

తాను కేంద్ర కమిటీలో 28 ఏండ్లు, పొలిట్ బ్యూరోలో 18 ఏండ్లు సభ్యుడిగా ఉన్నట్టు మల్లోజుల తెలిపారు. ప్రస్తుతం ఉద్యమం ఎదురొంటున్న వైఫల్యాలకు, భారీ నష్టాలకు నైతిక బాధ్యత వహిస్తూ, యావత్ పార్టీ క్యాడర్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పారు. ఇంతటి నష్టాలకు దారితీసిన నాయకత్వంలో కొనసాగడానికి అనర్హుడిని అని ప్రకటించారు. గతంలో దివంగత ప్రధానకార్యదర్శి కామ్రేడ్ బసవరాజు (నంబాల కేశవరావు) కూడా ప్రభుత్వంతో శాంతి చర్చల ప్రక్రియను ప్రారంభించారని, ఏప్రిల్ 2025 నాటికి ఈ నిర్ణయం అనివార్యమని భావించారని గుర్తు చేశారు.

# పీక్స్‌కు చేరిన బంగారం

## ఇప్పుడు పెట్టుబడి పెట్టడం సురక్షితమేనా?

గత వారంలో బంగారం ధరలు జీవితకాల గరిష్ట స్థాయికి పెరిగాయి. గత ఐదేళ్లలో మన దేశంలో బంగారం ధరలు రెట్టింపు అయ్యాయి, ఈ ఏడాది 24 శాతానికి పైగా పెరిగాయి. ధరలలో ఈ గణనీయమైన పెరుగుదల పెట్టుబడిదారులను గందరగోళానికి గురి చేస్తోంది. భవిష్యత్తులో ధరల కదలికలపై మరియు కొత్త పెట్టుబడులకు ఇది సరైన సమయమా అనే ప్రశ్నల అందరిని తొలచివేస్తున్నాయి. కొన్ని నెలలుగా బులియన్ జోరందుకోవడానికి కారణం పెరుగుతున్న రాజకీయ ఉద్రిక్తతలు, %ఖా% ఫెడ్ రేట్ల కోతలు, %ఖా% అధ్యక్ష ఎన్నికల చుట్టూ ఉన్న అనిశ్చితి మరియు ఉద్యోగాల సంఖ్య క్షీణించడం బంగారం ధరల పెరుగదలకు దోహదం చేస్తున్నాయి. ప్రపంచ వృద్ధి బలహీనపడుతున్నట్లు సంకేతాలు రావడం కూడా బంగారం ధరలు పెరుగుతు వచ్చాయి. బంగారం ధరల పెరుగుదలపై సరఫరా-డిమాండ్ తోపాటు అనేక కారకాలు డైనమిక్స్‌ను ప్రభావితం చేస్తాయి కాబట్టి, బంగారం ధరలు సాధారణంగా స్వల్ప మరియు మధ్యస్థ కాలంలో గణనీయమైన హెచ్చుతగ్గులు ఉండవచ్చు. అందువల్ల, స్వల్పకాలిక వ్యాపారులు కొత్త పెట్టుబడులు పెట్టే ముందు సరైన సమయం కోసం వేచి చూడవలసి ఉంటుంది. మిడిల్ ఈస్ట్‌లో కొనసాగుతున్న ఉద్రిక్తతలు మరియు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితులను మరింత దిగజార్చాయి, దీంతో దేశీయంగా బంగారం ధరలు గణనీయంగా పెరిగాయి. దీంతో పెట్టుబడిదారులు బంగారం వంటి సురక్షితమైన ఆస్తుల వైపు తమ ప్రాధాన్యతలను మార్చడానికి



దారితీసింది. సాధారణాంగా రాజకీయ సంక్షోభం నెలకున్నప్పుడు కాని, యుద్ధ సమయంలో ప్రపంచ మార్కెట్లపై గణనీయమైన ప్రభావం చూపుతాయి కాబట్టి పెట్టుబడిదారులు ఆచితూచి వ్యవహరిస్తారు. ప్రస్తుతం బంగారం ధరలు రికార్డు స్థాయిలో ఉన్నాయి. బంగారం వంటి సురక్షితమైన వస్తువులకు గరిష్ట పరిమితి లేదు. డిమాండ్ సరఫరాను మించి ఉంటే, ధరలు పెరుగుతూనే ఉంటాయి. ఇటువంటి సమయంలోనే దీర్ఘకాలిక పెట్టుబడిదారులు ధరలు తగ్గినప్పుడు పెట్టుబడులు జోడించడం ఉత్తమమైనది ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.



# ఉల్లిపాయతో నిల్వ పచ్చడి

### తినడం మొదలు పెడితే మాట్లాడరు

నిల్వ పచ్చళ్లలో ఎక్కువగా అందరూ ఉపయోగించేది మామిడికాయ పచ్చడి. ఈ మధ్య కాలంలో ఎక్కువగా నాన్ వెజ్ పచ్చళ్లు కూడా బాగా ఫేమస్ అయ్యాయి. ఇప్పుడు అన్ని రకాల కూరగాయలతో కూడా నిల్వ పచ్చళ్లు పెడుతున్నారు. వీటిల్లో ఉల్లిపాయ కూడా ఒకటి. ఈ ఉల్లిపాయ నిల్వ పచ్చడి రుచి చూశారంటే వదిలి పెట్టరు. చాలా రుచిగా ఉంటుంది. స్పైసీగా రుచిగా ఉంటుంది. చేయడానికి కూడా పెద్దగా సమయం పట్టదు. చాలా సింపుల్‌గా, త్వరగా చేసేయవచ్చు. మరి ఈ ఉల్లిపాయ నిల్వ పచ్చడి చేయడానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? ఎలా తయారు చేస్తారో ఇప్పుడు చూద్దాం.

**ఉల్లిపాయ నిల్వ పచ్చడికి కావాల్సిన**

**పదార్థాలు:**
ఉల్లిపాయలు, ఆయిల్, ఉప్పు, ఎండు మిర్చి, చింత పండు, బెల్లం, తాళింపు దినుసులు, ఇంగువ, వెల్లుల్లి రెబ్బలు, కరివేపాకు.

**తయారీ విధానం:**
ముందుగా ఎండు మిర్చిలో వేడి నీళ్లు వేసి నానబెట్టుకోవాలి. అలాగే చింత పండులో కూడా నీళ్లు వేసి నానబెట్టాలి. ఇప్పుడు బెల్లాన్ని కూడా తురిమి పక్కన పెట్టాలి. ఆ తర్వాత ఉల్లిపాయలు శుభ్రంగా కడిగి ముక్కలు పెద్దగా కాకుండా చిన్నగా కాకుండా కోసి తీసుకోవాలి. ఇప్పుడు మిక్సీలో ఈ ఉల్లి ముక్కలు, ఎండు మిర్చి, బెల్లం తురుము, చింత పండు వేసి మెత్తని పేస్టులా చేసుకోవాలి. ఈ పేస్టును పక్కన పెట్టుకోండి.
ఆ తర్వాత ఒక కడాయి తీసుని ఆయిల్ వేసి వేడి చేసి ఇంగువ, కరివేపాకు, వెల్లుల్లి రెబ్బలు, తాళింపు దినుసులు వేసి వేయించాలి.
ఈ తాళింపులో మిక్సీ పట్టిన ఉల్లి మిశ్రమం వేసి బాగా కలుపుకోవాలి. చిన్న మంట మీద అడుగు పట్టకుండా జాగ్రత్తగా కలుపుతూ ఉండాలి. ఇలా ఆయిల్ పైకి తేలాక స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. అంతే ఎంతో రుచిగా ఉండే ఉల్లి నిల్వ పచ్చడి సిద్ధం. ఈ పచ్చడి టిఫిన్స్‌లోకి, వేడి అన్నంలోకి, చపాతీలోకి కూడా రుచిగా ఉంటుంది.

# టెన్షన్ తగ్గించుకోపోతే.. గుండెపోటు ఖాయం



ప్రస్తుత కాలంలో సాధారణంగా మారిపోయిన అనారోగ్య సమస్యల్లో గుండె జబ్బులు ఒకటి. గుండె పోటుతో ఈ మధ్య కాలంలో చాలా మంది మరణిస్తున్నారు. వయసుతో సంబంధం లేకుండా చిన్న పిల్లల దగ్గర నుంచి ముసలి వారు సైతం హార్ట్ స్ట్రోక్‌తో చనిపోతున్నారు. ఈ గుండె పోటు రావడానికి ముఖ్య కారణాల్లో ఒత్తిడి కూడా ఒకటి. ఈ మధ్య కాలంలో ఒత్తిడి, ఆందోళన అనేది బాగా ఎక్కువైపోయాయి. స్ట్రెస్‌ని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఈ ఎఫెక్ట్ గుండె మీద పడుతుంది.
స్ట్రెస్‌ని తట్టుకోలేక చాలా మంది అక్కడికక్కడే మరణిస్తున్నారు. కాబట్టి మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు ట్రై చేయాలి. చాలా మంది ఆఫీసుల్లో, ఇంట్లో ఉండే టెన్షన్ కారణంగా మద్యం సేవించడం, ధూమపానం చేస్తూ ఉంటున్నారు.
ఇవి కాస్తా గుండెపై ప్రభావం చూపిస్తున్నాయి. దీర్ఘకాలికంగా ఒత్తాడిని తీసుకోవడం వల్ల రక్త ప్రసరణ తగ్గి.. రక్త నాళాల్లో వాపు పెరిగి.. దెబ్బతింటున్నాయి. దీంతో హార్ట్ ఎటాక్ వంటివి వస్తున్నాయి. కాబట్టి ఒత్తిడిని తగ్గించుకోవాలి. స్మోకింగ్, డ్రింకింగ్ తగ్గించాలి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. స్ట్రెస్‌ని తగ్గించుకునే టెక్నిక్స్ తెలుసుకోవాలి. ఎక్కువగా రెస్ట్ తీసుకునేందుకు, నలుగురితో కలిసి మాట్లాడేందుకు ట్రై చేయండి.

# కీళ్ల నొప్పులా.? మీరు తినే ఈ ఫుడ్ కూడా కారణమే



ప్రస్తుతం కీళ్ల నొప్పులు సర్వసాధారణంగా మారిపోయాయి. ఒకప్పుడు వయసు మళ్లిన వారిలో మాత్రమే కనిపించిన ఈ సమస్య ఇప్పుడు యువతలో కూడా ఈ సమస్య ఎక్కువతోంది. చిన్న వయసులోనే కీళ్ల నొప్పులు రావడానికి ఎన్నో రకాల కారణాలు ఉన్నాయి. వీటిలో ప్రధానమైంది తీసుకునే ఆహారమే. అవును మనం తీసుకునే ఆహారం కీళ్ల నొప్పులకు కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ కీళ్ల నొప్పులు పెరగడానికి కారణమయ్యే ఆ ఆహారపదర్థాలు ఏంటి.? ఈ సమస్య నుంచి బయటపడాలంటే ఏం చేయాలి.? ఇప్పుడు తెలుసుకుందాం..
చక్కెర ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కూడా కీళ్ల నొప్పులు తీవ్రమయ్యే అవకాశాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా నిల్వ చేసిన షుగర్ ఉండే ఫుడ్‌ను తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పుల సమస్య త్వరగా వచ్చే అవకాశం ఉంటుందని అంటున్నారు.
సోయా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే కొందరిలో మాత్రం ఇది కీళ్ల నొప్పులు పెరగడానికి కారణమవుతుందని నిపుణులు అంటున్నారు. సోయా తిన్నవెంటనే కీళ్ల నొప్పులు వేధిస్తుంటే వెంటనే మానేయాలని చెబుతున్నారు.
సీ ఫుడ్ ఎక్కువగా తీసుకున్నా కొందరిలో కీళ్ల నొప్పులకు దారి తీస్తుంది. చేపలు, రొయ్యల్లో ఉండే ప్యూరిన్స్ శరీరంలో నొప్పులకు దారి తీస్తుంది. కాబట్టి కీళ్ల నొప్పులు ఉన్న వారికి ఈ ఫుడ్‌కు దూరంగా ఉండడమే మంచిది.
కీళ్లనొప్పులు పెరగడానికి రెడ్ మీట్ కూడా కారణమవుతుందని నిపుణులు అంటున్నారు. రెడ్‌మీట్‌ను అధికంగా తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పులు, నడుము నొప్పి పెరుగుతుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ పెరగడానికి రెడ్ మీట్ కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు.
కొన్ని రకాల పిండి పదార్థాలు కూడా కీళ్ల నొప్పులకు దారి తీస్తాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా బియ్యం, గోధుమల్లో ఉండే.. గ్లూటెన్‌ను కొందరిలో అలర్జీలను కలగిస్తుంది. కీళ్ల నొప్పులను పెంచుతుందని వైద్యులు చెబుతున్నారు.

**ఇవి తినండి..**
కీళ్ల నొప్పులు తగ్గాలంటే ప్రతీరోజూ తీసుకునే ఆహారంలో.. పండ్లు, కూరగాయలను భాగం చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇవి శరీరంలో వాపును, నొప్పులను తగ్గిస్తుంది. అలాగే ప్రతీరోజూ పాలను తీసుకోవాలి. అయితే చక్కెర తక్కువగా వేసుకోవాలి. పాలలో పసుపు కలుపుకొని తీసుకోవడం వల్ల మరింత మేలు జరుగుతుంది. అలాగే బాదం, వాల్‌నట్స్ వంటి డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల కూడా కీళ్ల నొప్పులు దూరమవుతాయి. విటమిన్ కే అధికంగా ఉండే పాలకూర, బ్రోకలీని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఎముకల ఆరోగ్యం మెరుగవుతుంది.

### చాలాకాలం తరవా..

# మళ్లీ తెర మీదకు సమంత


## మా ఇంటి బంగారంతో ఫ్యాన్స్ ముందుకు



స్టార్ హీరోయిన్ సమంత చాలా రోజుల తర్వాత మళ్లీ సిల్వర్ స్క్రీన్‌కి రాబోతున్నారు. హెల్త్ ప్రాబ్లం కారణంగా సినిమాలకు కొంత బ్రేక్ ఇచ్చిన సమంత తర్వాత ప్రొడ్యూసర్ గా ఎంట్రీ ఇచ్చి తన ప్రొడక్షన్ హౌస్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పేరిట 'శుభం' మూవీతో నిర్మాతగా తన అడుగులు పెట్టి మొదటి చిత్రంతోనే హిట్ అందుకుంది. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ 'మా ఇంటి బంగారం'తో ఫ్యాన్స్ ముందుకు రాబోతుంది. గతేడాది ఈ మూవీ నుండి విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో సమంత గన్, మెడలో తాళి బొట్టు, రక్తంతో నిండిన ముఖంతో ఫుల్ డ్రామా లుక్‌లో కనిపించారు. ఈ లుక్ చూసిన ఫ్యాన్స్ ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవు తుందని ఎదురు చూసే పరిస్థితి నెలకొంది. ఆ అప్‌డేట్ కోసం సోషల్ మీడియా ఫ్యాన్స్ చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పుడు ఈ నెలలోనే 'మా ఇంటి బంగారం' షూటింగ్ ప్రారంభం అవుతుంది అంటూ సమంత స్వయంగా తెలిపారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్. చాలా రోజుల తర్వాత సమంతను మళ్లీ స్క్రీన్‌లో చూడబోతున్నాం అంటూ మురిసి పోతున్నారు. సోషల్ మీడియాలో ఇప్పటికే ఈ వార్త ట్రెండ్ అవుతోంది.

# గృహిణి అని గర్వంగా చెప్పండి

## నామోషీ పడాల్సిన పనిలేదన్న అమితాబ్



బాలీవుడ్ షహెన్‌షా అమితాబ్ బచ్చన్ మాటలంటే ఎంత స్పెషల్‌గా ఉంటాయో అందరికీ తెలిసిందే. తాజాగా కేబీసీ షోలో బిగ్‌బీ చెప్పిన మాటలు ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. ఓ కంటెస్టెంట్‌ని ఉద్దేశించి ఆయన.. చాలామంది మహిళలు 'నేను గృహిణిని' అని చిన్నగా అంటారు. కానీ ఇది చిన్న విషయం కాదు. గర్వంగా చెప్పండి! ఇంటి పనులు చూసుకోవడం, కుటుంబాన్ని కాపాడుకోవడం అంటే పెద్ద బాధ్యత' అని చెప్పడం అక్కడ ఉన్నవారినే కాదు, టీవీ ముందు చూసిన వాళ్లను కూడా ఇన్‌స్పైర్ చేసింది.ఇంకా ఆయన ఒక ఇంట్రెస్టింగ్ పాయింట్ షేర్ చేశారు. 'కోవిడ్ సమయంలో పురుషులు ఇంటి పనులు చేయాల్సి రావడం తో, గృహిణుల కష్టాలెంత కఠినమో అర్థమైంది' అన్నారు. బిగ్‌బీ చెప్పిన ఈ మాటలు వేదికపైనే చప్పట్ల వర్షం కురిపించాయి. నిజంగానే కదా.. మనం సాధారణంగా తీసుకునే 'ఇంటి పనులు' వెనుక అంత కష్టం, డెడికేషన్ ఉంటుందని ఆయన ఒక్క మాటలో చెప్పేశారు. అదే కాకుండా, ఇటీవల జరిగిన మహిళల క్రికెట్ వరల్డ్ కప్ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌పై సాధించిన అద్భుత విజయాన్ని కూడా బిగ్‌బీ ప్రత్యేకంగా ప్రశంసించారు. 'భారతదేశానికి వీళ్లు అతిపెద్ద సంపద' అంటూ ట్వీట్ చేశారు. ఇలా ఎప్పటికప్పుడు పాజిటివ్‌గా మాట్లాడే అమితాబ్ బచ్చన్ కామెంట్స్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.

### నాగశౌర్య కొత్త సినిమా

# బ్యాడ్ బాయ్ కార్తీక్

## టీజర్ విడుదల చేసిన మేకర్స్



నాగశౌర్య ప్రధానపాత్రలో నటిస్తోన్న చిత్రం 'బ్యాడ్ బాయ్ కార్తీక్' రామ్ దేశినా (రమేశ్) దర్శకత్వం వహిస్తున్నారు. విధి కథానాయిక. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. యూత్‌ఫుల్, యాక్షన్ ఎంటర్‌టైనర్ కథతో దీనిని తెరకెక్కించినట్లు టీజర్ ఆధారంగా అర్థమవుతోంది. నటి పూర్ణ సీరియస్ లుక్‌లో కనిపించగా.. సాయి కుమార్ పోలీస్ పాత్రలో తనశైలిలో డైలాగ్ చెప్పారు. ఛలో సినిమాతో సూపర్ హిట్ అందుకుని బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ వచ్చిన నాగశౌర్య కొంత కాలంగా సైలెంట్ అయ్యాడు. చివరిగా 2023 లో రంగబలి అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. ఆ సినిమా కూడా యావరేజ్ టాక్ తెచ్చుకుంది. దాంతో సినిమాలకు లాంగ్ గ్యాప్ ఇచ్చేసాడు. ఇక ఇప్పుడు లేటెస్ట్ గా నాగ శౌర్య 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అనే యాక్షన్-ప్యాక్డ్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకులని అలరించటానికి వస్తున్నాడు. నూతన దర్శకుడు రామ్ దేశిన దర్శకత్వం వహించిన ఈ సినిమాను ఎప్పుడో ప్రకటించాడు శౌర్య. ఎప్పటినుండో సెట్స్ పై ఉన్న ఈ సినిమా టీజర్ ను ఈ రోజు రిలీజ్ చేసారు మేకర్స్. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా బ్యాడ్ బాయ్ కార్తీక్ టీజర్‌ను రిలీజ్ చేసారు. భారీ ఫైట్స్, రొటీన్ డైలాగ్స్‌తో నింపేసారు. ఇక చివర్లో వెన్నెల కిషోర్‌తో ఏదో కామెడీ అని ట్రై చేసారు. ఓవరాల్ గా చూస్తే బ్యాడ్ బాయ్ కార్తీక్ ఒక రొటీన్ కమర్షియల్ టీజర్ లానే అనిపిస్తోంది. ఈ సినిమాలో సీనియర్ నటుడు సముద్రఖని, సీనియర్ నరేష్, సాయికుమార్, మరియు శ్రీదేవి విజయ్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకి రసూల్ ఎల్లోర్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా తమిల్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ హారిస్ జయరాజ్ సంగీతం అందిస్తున్నారు. నాగ శౌర్య కు జోడిగా విధి హీరోయిన్ గా నటిస్తుండగా వైష్ణవి ఫిలింస్ పతాకంపై శ్రీనివాసరావు చింతలపూడి ఈ చిత్రాన్ని నిర్మించారు.

# మహానటిలో ఎఎన్నార్ పాత్ర నా అదృష్టం

## నటుడు నాగచైతన్య వెల్లడి

'మహానటి' సినిమాలో పాత్రను తప్పించుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు నటుడు నాగచైతన్య తెలిపారు. జీ5లో ప్రసారమయ్యే 'జయమ్ము నిశ్చయమ్మురా' కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరయ్యారు. తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అలాగే, ప్రతి ఒక్కరి జీవితంలో ఒడుదొడుకులు ఉంటాయని, వాటి నుంచి పాఠం నేర్చుకొని పాజిటివ్‌గా ఆలోచిస్తూ ముందుకు వెళ్తే జీవితం ఆనందంగా ఉంటుందన్నారు. మహానటి' సినిమా గురించి ఆయన గుర్తుచేసుకుంటూ.. 'నాగ్ అశ్విన్ నాకు 'మహానటి'లో తాతయ్య పాత్ర (ఏఎన్ఆర్) చేయాలని చెప్పగానే తప్పించుకోవడానికి చాలా ప్రయత్నం చేశా. ఎందుకంటే ఆయన లాగా నటించడం



మరొకరికి సాధ్యం కాదు. 'నేను ఏఎన్నార్‌లా చేయడం ఏంటి?. నా వల్ల కాదు. అది అసాధ్యం. మర్చిపోండి' అని నాగ్ అశ్విన్‌తో చెప్పాను. పైగా ఆ సమయంలో 'సవ్యసాచి' షూటింగ్ చేస్తున్నా. గడ్డంతో డిఫరెంట్ లుక్‌లో ఉన్నా. ఆ సినిమాలో ఏఎన్నార్ పాత్రకు ఈ లుక్ సరిపోదని కారణం చెప్పి తప్పించుకోవాలనుకున్నా. గడ్డం తీయలేనని పంపించేశా. మళ్లీ నెలన్నర తర్వాత నాగ్ అశ్విన్ నా దగ్గరకు వచ్చాడు. 'వీఎఫ్‌ఎక్స్‌లో గడ్డం తీసేస్తాను. ఈ క్యారెక్టర్‌లో నువ్వు మాత్రమే నటించాలి' అని పట్టుబట్టాడు. దీంతో ఓకే చెప్పానన్నారు. తర్వాత ఆలోచిస్తే ఒక విషయం అర్థమైంది. ఒకవేళ నేను చేయకపోతే వేరే నటుడు ఆ పాత్రలో చేస్తాడు. తాతయ్యగా వేరే వాళ్లు చేయడమంటే నా మనసు అంగీకరించదు. నాకు ఆఫర్ వచ్చాక.. నేనుండగా ఆ పాత్ర మరొకరు చేయడం ఏంటి? అనిపించింది. ఎవరేమనుకున్నా చేయాలి అని నిర్ణయించుకున్నా. ఆయనలాగా నేను నటించడం నాకు దక్కిన అదృష్టమని భావించాను. ఆయనపై నా ప్రేమను చూపించడానికి నాకు దక్కిన అవకాశమని అంగీకరించానని నాగచైతన్య చెప్పారు.

# ద ప్యారడైజ్ ఇంటర్నేషనల్ మూవీ

## బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్





న్యాచురల్ స్టార్ నాని 'ది ప్యారడైజ్' సినిమాతో బిజీగా ఉన్నాడు. దసరా హిట్ తర్వాత మళ్లీ దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో జతకట్టిన నాని ఈసారి భారీ స్థాయి ప్రాజెక్ట్ చేయనున్నాడు. సుధాకర్ చెరుకూరి ప్రొడక్షన్‌లో నిర్మితమవుతున్న ఈ సినిమా 1980ల నాటి బ్యాక్‌డ్రాప్‌లో సాగనుందని సమాచారం. ఇందులో కాగా ఇప్పటికే విడుదలైన లుక్స్ లో.. నాని ఈ మూవీలో ఓ కొత్త తరహా మాస్ రోల్‌లో కన్పించనున్నాడు అని స్పష్టంగా అర్థమవుతుంది. ఇక ఈ సినిమాలో బాలీవుడ్ యాక్టర్ రాఘవ్ జుయల్ విలన్‌గా నటిస్తున్నారు. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి ఆయన చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ది ప్యారడైజ్ ఒక ఇంటర్నేషనల్ స్టాండర్డ్ మూవీ అవుతుంది. తెలుగు సినిమాను గ్లోబల్ లెవెల్‌కి తీసుకెళ్లే స్కోప్ ఈ ప్రాజెక్ట్‌కి ఉందని రాఘవ్ అన్నారు. అంతేకాదు, తన పాత్రకు న్యాయం చేయడానికి తెలుగు నేర్చుకుంటూ, సొంతంగా డబ్బింగ్ చెప్పేందుకు కూడా సిద్ధమవుతున్నట్టు తెలిపారు. ఆయన డెడికేషన్ చూసి ఫ్యాన్స్ ఆశ్చర్యపోతున్నారు. మరోవైపు నాని-శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌కి దసరా తర్వాత మరోసారి బ్లాక్‌బస్టర్ హిట్టు ఖాయమని సినీ వర్గాలు చెబుతున్నాయి.






# సచిన్‌తో ప్రయాణం

## జీవితంలో మరవలేని అనుభూతి: తమన్

ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ మరోసారి వార్తల్లో నిలిచారు. సంగీతంతో ప్రేక్షకుల మనసు దోచుకుంటూనే, సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉంటూ తన సినిమాలకు సంబంధించిన అప్‌డేట్స్‌తో పాటు వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటూ అభిమానులను ఎప్పటికప్పుడు అలరిస్తూ ఉంటారు. తాజాగా తమన్ తన ఎక్స్ ఖాతాలో షేర్ చేసిన ఓ పోస్ట్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. ఇందులో ఆయన తనకు తారసపడిన అరుదైన క్షణాన్ని అభిమానులతో పంచుకున్నారు. డల్లాస్ నుండి దుబాయ్‌కు వెళ్తున్న సమయంలో తనతో కలిసి ప్రయాణించిన క్రికెట్ లెజెండ్ సచిన్ టెండూల్కర్ గురించి ట్వీట్ చేస్తూ, ఆయనతో దిగిన ఫోటోను పోస్ట్ చేశారు. క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ గారితో డల్లాస్ నుంచి దుబాయ్ వరకు ప్రయాణించడం గొప్ప అనుభవం. ప్రయాణ సమయంలో మేమిద్దరం చాలా విషయాలు మాట్లాడుకున్నాం. సీసీఎల్ మ్యాచ్‌లలో నా బ్యాటింగ్ వీడియోలు చూపించాను. చూసిన వెంటనే సచిన్ 'నీ బ్యాట్ స్పీడ్ అద్భుతంగా ఉంది' అని ప్రశంసించారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1,
BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com